
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
కృష్ణా జిల్లా వార్తలు
సోమవారం 25 నవంబరు 2024



• హంసలదీవిలో జస్టిస్ భట్టి

కార్తీక మాసం సందర్భంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎస్.వి.ఎన్.భట్టి కుటుంబ సమేతంగా హంసలదీవి బీచ్‌ను ఆదివారం సందర్శించారు. సాగరతీరాన పుణ్యస్నానాలు ఆచరించారు. శ్రీరుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక తదితరులు ఉన్నారు.

- కోడూరు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి)



• కార్తీక వన సందడి



కార్తీక మాసం ఆదివారాన్ని పురస్కరించుకుని నున్న గ్రామంలోని మామిడి తోటల్లో వనసమారాధనలు విరివిగా జరిగాయి. చెట్ల నడుమ ఆటపాటలతో యువత, చిన్నారులు సందడి చేశారు. ఉసిరి చెట్టు కింద సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు ఆచరించారు.



• గుడ్‌షాట్

నిత్యం ప్రజా సమస్యలు, ప్రభుత్వ కార్యక్రమాలతో బిజీగా ఉండే మంత్రి కొల్లు రవీంద్ర ఆదివారం క్రీడా మైదానంలో చెలరేగిపోయారు. మూడు ఫోర్లు, ఒక సిక్స్ కొట్టి యువతలో క్రీడా స్ఫూర్తి నింపారు. నోబుల్ కళాశాలలో కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీని సందర్శించిన మంత్రి బందరులో నిలిచిపోయిన క్రికెట్ స్టేడియం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

పోర్టుల మీద నిఘా పెరగడం, పోర్టులకు వచ్చే మార్గాల్లో దాడులు జరగటంతో ఉమ్మడి కృష్ణాజిల్లాలోని బియ్యం అక్రమార్కులు రూటు మార్చారు. గతంలో పోర్టులకు తరలించి అక్కడి నుంచి బంగ్లాదేశ్, ఇండోనేషియాలకు తరలించే ముఠా ఈసారి ఆఫ్రికా దేశాలను లక్ష్యంగా చేసుకుంది. ఆఫ్రికా ఖండంలో చాలా పేద దేశాలు ఉండటంతో పీడీఎస్ బియ్యానికి మంచి డిమాండ్ నెలకొంది. దీంతో ఆఫ్రికాలోని బియ్యం వ్యాపారులు, ట్రేడర్లతో రేషన్ మాఫియా చేతులు కలిపింది. ఆఫ్రికా దేశాలకు ముంబాయి పోర్టు నుంచి అక్రమ బియ్యాన్ని రవాణా చేసేందుకు మాస్టర్ ట్రేడర్లు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. మాస్టర్ ట్రేడర్ల డైరెక్షన్ మేరకు ఉమ్మడి కృష్ణాజిల్లాలోని సింహభాగం అక్రమ బియ్యం వ్యాపారులు తమకు కూడా కేసుల బాధ ఉండదని చాలా తెలివిగా ఈ బియ్యాన్ని ముంబాయి తరలిస్తున్నారు. - (ఆంధ్రజ్యోతి, విజయవాడ)



బియ్యం అక్రమ రవాణా రూటు మారింది!

విజయవాడ నుంచి ముంబాయి మీదుగా ఆఫ్రికా తరలింపు

- చత్తీస్‌గఢ్ నుంచి పలు మార్గాల్లో ముంబాయికి రవాణా
- ముంబాయి పోర్టు నుంచి ఆఫ్రికా దేశాలకు ఎగుమతి
- పట్టించుకోని విజిలెన్స్ అధికారులు

బియ్యం తరలింపు రూట్ మ్యాప్ ఇలా..

ఉమ్మడి కృష్ణాజిల్లా నుంచి అక్రమంగా సేకరించిన బియ్యాన్ని ముందుగా విజయవాడలోని సర్కిల్-1 పరిధిలోని దేవీనగర్ సమీపంలో గోడౌన్లకు తరలిస్తారు. సర్కిల్-3 పరిధిలోని ప్రైవేటు ఇళ్లలో కూడా వీటిని నిల్వ చేస్తారు. ఇక్కడి నుంచి వాహనాలలో బియ్యాన్ని తరలిస్తారు. జాతీయ రహదారి - 65 మీదుగా ఇబ్రహీంపట్నం రింగ్‌కు చేరుకుని అక్కడి నుంచి విజయవాడ - ఛత్తీస్‌గఢ్ మార్గమైన ఎన్‌హెచ్ - 30 మీదకు చేరుకుని భద్రాచలం, వరంగల్‌ల మీదుగా చత్తీస్‌గఢ్‌కు చేరుకుంటాయి. చత్తీస్‌గఢ్ నుంచి ముంబాయికి ఈ వాహనాలు బయలుదేరతాయి. ముంబాయికి వెళ్లిన వాహనాలు నేరుగా పోర్టుకు చేరు కుంటాయి. పోర్టులో రెడీగా ఉన్న మాస్టర్ ట్రేడర్లు వీటిని బల్క్‌గా షిప్‌లలో ఆఫ్రికాకు రవాణా చేస్తారు. ఉమ్మడి కృష్ణాజిల్లా నుంచి ముంబాయికి తీసుకువెళ్లటం దూరాభారమైనా కూడా పెద్ద మొత్తంలో సరుకు కొనుగోళ్లు జరగటం, ఆఫ్రికా దేశాల నుంచి ఉన్న డిమండ్ కారణంగా అక్రమ బియ్యం వ్యాపారులు అటువైపే మొగ్గుచూపుతున్నారు.



నకిలీ ఆక్షన్ పత్రాలతో రవాణా

సివిల్ సప్లయిస్ నిఘా బృందాలు దాడులు చేసి పట్టుకున్న బియ్యాన్ని తిరిగి ఆక్షన్ వేస్తారు. ఇలా ఆక్షన్ వేయటం కూడా అక్రమార్కులకు ఊతంగా మారిపోతోంది. ఆక్షన్‌లో బినామీ వ్యక్తులతో బియ్యం అక్రమ వ్యాపారులు పాట పాడించి కొనుగోలు చేస్తారు. ఆక్షన్‌లో పాడుకున్న వారికి సివిల్ సప్లయిస్ అధికారులు ఆక్షన్‌లో కొనుగోలు చేసినట్టుగా రశీదు ఇస్తారు. ఈ రశీదులను జిరాక్సులు తీసి తమ అక్రమ బియ్యాన్ని పొరుగు రాష్ట్రాలలో దర్జాగా రవాణా చేస్తున్నారు. ఎవరైనా ఆపితే ఆక్షన్‌లో కొనుగోలు చేసిన బియ్యమని చెబుతున్నారు. దొంగల చేతికి సివిల్ సప్లయిస్ అధికారులే తాళాలు ఇవ్వటం వల్ల ఏకంగా ఇతర రాష్ట్రాలకు చేరుకుని ముంబాయి పోర్టు నుంచి ఆఫ్రికా దేశాలకు ఎగుమతి చేసే సాహసం చేస్తున్నారు.

అవినీతి మత్తులో విజిలెన్స్!?

ముంబయి పోర్టు నుంచి గత నెల రోజులుగా పేదల బియ్యం జోరుగా ఆఫ్రికా దేశాలకు రవాణా అవుతోంది. వీటిని అడ్డుకోవాల్సిన విజిలెన్స్ విభాగం అవినీతి మత్తులో జోగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్టీఆర్ జిల్లాలో విజిలెన్స్ విభాగం తీరుపై అనేక విమర్శలు ఉన్నాయి. ముంబాయికి చేరుకునే వాహనాలకు విజిలెన్స్ విభాగంలోని ఒక అధికారి అండదండలు అందిస్తుండటంతో ఎలాంటి తనిఖీలు, దాడుల భయం లేకుండా చత్తీస్‌గఢ్ చేరిపోతున్నాయని సమాచారం.

జేసీ ఉక్కుపాదం మోపేనా!

సివిల్ సప్లయిస్ ప్రక్షాళనకు శ్రీకారం చుడుతున్న జాయింట్ కలెక్టర్ నిధి మీనా ముంబాయికి తరలిస్తున్న బియ్యం అక్రమ రవాణాపై సీరియస్‌గా దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అక్రమ బియ్యం పట్టుకున్న కేసులను అధ్యయనం చేస్తే అక్రమార్కులు ఎవరో తేలిపోతుంది. వీరిపై అనేక కేసులు ఉన్నా పెండింగ్‌లో ఎందుకు ఉన్నాయి ? పదేపదే ఎందుకు పట్టుబడుతున్నారు ? వీరి కదలికలపై నిఘా పెడితే వీరి ఆట కట్టించవచ్చు.

జిల్లాలో గృహ నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. అర్హులైన పేదలకు 87,343 ఇళ్లు మంజూరైతే ఇప్పటి వరకు 29వేల గృహాలే పూర్తయ్యాయి. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. వీటిని పూర్తి చేసేందుకు అధికారులు లక్ష్యాలను నిర్దేశిం చుకుంటున్నా అనుకున్న స్థాయిలో పనులు ముందుకు సాగడంలేదు. దీనికి తోడు జగనన్న కాలనీల్లో కనీస వసతులు కరువై లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోవ డానికి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సొంతింటి కల కలగానే మిగిలిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సొంతిల్లు కలే!

నత్తనడకన గృహనిర్మాణాలు

- జిల్లాలో మంజూరైన గృహాలు 87,343
- ఇప్పటి వరకు పూర్తయిన గృహాలు 29వేలు
- జగనన్న లేఅవుట్లలో సౌకర్యాలు నిల్
- ఇబ్బందుల్లో లబ్ధిదారులు



మచిలీపట్నం గిలకలదిండిలో లేఅవుట్ పరిస్థితి

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : జిల్లాలో మంజూరైన 87,343 గృహాల నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో 84,832 గృహాల వివరాలు రిజిస్ట్రేషన్ చేశారు. ఇప్పటికి 29వేల గృహాల నిర్మాణం పూర్తయ్యింది. పునాదుల దశలో 45 వేలు, రూఫ్ లెవల్‌లో 2,300 గృహాలు ఉన్నాయి. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నట్లు సమాచారం. స్పెల్-1, స్పెల్-2లో డిసెంబరు నాటికి 1,312 గృహాలను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టింది. ఇప్పటివరకు 535 గృహాల నిర్మాణం పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. నవంబరులో 739 గృహాల నిర్మాణాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. నవంబరు 23వ తేదీ నాటికి కేవలం తొమ్మిది గృహాల నిర్మాణమే పూర్తయింది. పామర్రు నియోజకవర్గంలో 41 గృహాలను పూర్తి చేయాలని లక్ష్యం కాగా, కేవలం ఒక గృహం, గుడివాడ నియోజకవర్గంలో 124 గృహాలకు కేవలం మూడు గృహాలు, మచిలీపట్నం నియోజకవర్గంలో 179 గృహాలకు నాలుగు, అవనిగడ్డ నియోజకవర్గంలో 107 గృహాలకు ఒక గృహం మాత్రమే నిర్మాణం పూర్తయ్యాయి. పెడన నియోజకవర్గంలో 90 గృహాలు, పెనమలూరు నియోజకవర్గంలో 102 గృహాలు, గన్నవరం నియోజకవర్గంలో 90 గృహాల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా ఒక్కటి కూడా పూర్తి కాలేదు. 2025 మార్చి నాటికి జిల్లాలో 3,783 గృహాల నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. ఎంతమేర ఈ లక్ష్యం చేరుకుంటారో చూడాలి.

జగనన్న లేఅవుట్లలో సౌకర్యాలు కల్పిస్తారా!

వైసీపీ ప్రభుత్వం హయాంలో 670పైగా జగనన్నలే అవుట్‌ల పేరుతో ఇళ్లస్థలాలు ఇచ్చారు. పామర్రు, గన్నవరం, పెడన, మచిలీపట్నం, అవనిగడ్డ, గన్నవరం తదితర నియోజకవర్గాల్లో లేఅవుట్లవద్ద విద్యుత్, నీటి సదుపాయం, రహదారులు సక్రమంగా లేకపోవడంతో లబ్ధిదారులు గృహాలు నిర్మించుకునేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గన్నవరం నియోజకవర్గం కేసరపల్లి లేఅవుట్‌ను 78 ఎకరాల్లో వేశారు. 3,208 మందికి ఇళ్లపట్టాలు ఇచ్చారు. ఇప్పటివరకు 40 ఎకరాల్లోని లేఅవుట్‌కు దారేలేదు. ఈ లేఅవుట్‌ను మెరక చేయకుండా రెండున్నర సంవత్సరాలుగా గాలికి వదిలేశారు. ఈ లేఅవుట్‌లోకి వెళ్లేందుకు రూ.3కోట్ల అంచనాలతో వంతెన నిర్మాణం చేస్తామని, నిధులు మంజూరయ్యాయని ఏడాది క్రితమే చెప్పినా, ఈ పనులు ఎప్పటికి ప్రారంభమవుతాయో తెలియని పరిస్థితి. బందరు మండలం రుద్రవరం, కరగ్రహారం, తాళ్లపాలెం వెంకటదుర్గాంభపురం తదితర గ్రామాల పరిధిలో వేసిన లేవుట్ వద్ద కనీస సౌకర్యాలు లేవు. నూతనంగా నిర్మాణం చేసే కాలనీల్లో రహదారుల నిర్మాణం చేయకపోవడంతో ఇంటి నిర్మాణం నిమిత్తం ఇసుక, ఇటుకలు, ఇతరత్రా మెటిరియల్‌ను తీసుకువెళ్లేందుకు అవకాశం లేకుండా పోయింది. మచిలీపట్నం మండలం రుద్రవరం లేఅవుట్ వద్ద తాగునీటి పైపులు వేశారు కానీ నీరు సక్రమంగా రావడంలేదు. జిల్లాలోని 670 లేఅవుట్‌లలో మెరక పనులకు రూ.117.23 కోట్లు, తాగునీటి పైప్‌లైన్‌ల కోసం రూ.55.94కోట్లను విడుదల చేసినా, పనులు పూర్తిస్థాయిలో జరగనేలేదు. విద్యుత్‌లైన్ల ఏర్పాటు కోసం నిధులు కేటాయించినట్లు చెబుతున్నా సాంకేతిక కారణాలు చూపి పనులు పూర్తిస్థాయిలో జరగడం లేదు. ఇటీవల కలెక్టర్ బాలాజీ గృహనిర్మాణశాఖ అధికారులు, పంచాయతీ ఇంజనీరింగ్ అధికారులతో గృహనిర్మాణంతో పాటు, నూతనకాలనీల్లో మౌలిక వసతుల కల్పనపై సమీక్ష నిర్వహించారు. నూతన కాలనీల్లో రహదారుల నిర్మాణం కోసం పంచాయతీల ద్వారా తీర్మానం చేయించి ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్లకు సంబంధించి మట్టి పనులైనా చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

గిలకలదిండిలో గృహనిర్మాణాలు ఎప్పుడు?

మచిలీపట్నంలోని గిలకలదిండిలో 1100 మందికి ఇళ్లస్థలాలను ఇచ్చారు. నాబార్డు నిధులు రూ.5కోట్ల అంచనాలతో ఈ ఇళ్లస్థలాలకు కేటాయించిన భూములను మెరకచేశారు. గతంలో వైసీపీకి చెందిన నాయకుడికి ఈ స్థలాలను మెరకచేసే పనులను అప్పగించారు. అయితే ఈ స్థలాలను సక్రమంగా మెరక చేయలేదు. ఇటీవల కురిసిన కొద్దిపాటి వర్షాలకు ఈ ఇళ్లస్థలాల్లో నీరు నిలబడిపోయింది. ఇక్కడ విద్యుత్‌లైన్లను మాత్రం వేశారు. తాగునీటికి సంబంధించిన పైప్‌లైన్ పనులు ఇంకా చేయలేదు. రెండు గృహాలు ఇక్కడ నిర్మాణం ప్రారంభించడం గమనార్హం.

కరకట్టపై నుంచి కిందకు దూసుకెళ్లిన బస్సు)



కరకట్టపై అదుపుతప్పి నదివైపు దూసుకెళ్లిన బస్సు

చెట్టును ఢీకొని ఆగిన వైనం.. ఊడిన ముందు టైరు

- 37 మంది ప్రయాణికులు క్షేమం
- గతంలో చోడవరం, మధునాపురం వద్ద బస్సు బోల్తా
- గోతుల రోడ్డే ప్రమాదాలకు కారణం

తోట్లవల్లూరు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): తోట్లవల్లూరు మండలం ఐలూరు సమీపంలో కరకట్టపై ఆదివారం అవనిగడ్డ నుంచి విజయవాడ వస్తున్న ఆర్టీసీ అవనిగడ్డ ఎక్స్‌ప్రెస్(సూపర్ లగ్జరి) ప్రమాదానికి గుర యింది. అవనిగడ్డ డిపో నుంచి 37 మంది ప్రయాణికులతో బయలుదేరిన బస్సు 10.45 గంటల సమయంలో ఐలూరు వద్ద కరకట్ట గోతులతో ఒక్కసా రిగా అదుపు తప్పి నది వైపు పొలాల్లోకి దూసుకెళ్లింది. బస్సు ఎడమ భాగం వేపచెట్టుకు ఢీ కొని ముందు భాగం టైరు ఊడిపోవటంతో వేగం తగ్గి పల్టీలు కొట్టకుండా పొలాల్లోకి జారింది. లేకుంటే బస్సు పల్టీలు కొట్టేది. బస్సు అద్దాలు ధ్వంసమయ్యాయి. ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రమాద సమాచారం తెలుసుకున్న ఎస్సై ఎం.అర్జునరాజు వెంటనే ఘటనా స్థలానికి చేరుకును బస్సు డ్రైవర్ మహేష్ నుంచి వివరాలు సేకరించారు. తర్వాత ప్రయాణికులను వేరే బస్సులో తరలించారు.


ఇది మూడో బస్సు ప్రమాదం

కరకట్ట రోడ్డు ఆర్టీసీ బస్సుల ప్రమాదాలకు నిలయంగా మారింది. ఆదివారం ఐలూరు వద్ద అదుపు తప్పిన బస్సుతో మూడో ప్రమాదం. గతంలో చోడ వరం వద్ద కరకట్టపై నుంచి బస్సు పల్టీ కొట్టడంతో ప్రయాణికులకు గాయా లయిన విషయం తెలిసింది. అలాగే రెండేళ్ల కిందట మధునాపురం వద్ద గోతుల్లో పడి బస్సు ప్రక్కకు దూసుకెళ్లింది. ఈ మూడు బస్సు ప్రమాదాలే కాకుండా కార్లు, బైక్‌ల ప్రమాదాలకు లెక్కేలేదు. ఈ ప్రమాదాలకు ప్రధాన కారణం రోడ్డు గతుకులమయంగా తయారు కావటమేనని స్పష్టమవుతోంది.

కరకట్టను నిర్లక్ష్యం చేసిన వైసీపీ ప్రభుత్వం

గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో కరకట్ట రోడ్డును పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. అధికారులు రూ.80 లక్షలతో ప్యాచ్‌వర్కులకు అంచ నాలు సమర్పిస్తే ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదు. దాంతో కరకట్ట గుంతలతో ప్రమాదకరంగా మారింది. పెదపులిపాక వంతెన నుంచి పెట్రోల్ బంకు వరకు కరకట్ట ధ్వంసమైంది. అలాగే భద్రిరాజు పాలెం, కళ్లంవారిపాలెం, దేవరపల్లి, గుర్విందపల్లి, మధునాపురం, ఐలూరు, లంకపల్లి ఆపై గ్రామాల వెంట కరకట్ట రోడ్డు చాలా ప్రమాదాలను కలిగిస్తోంది. భారీ ఇసుక లారీల రాకపోకలతో కరకట్ట ధ్వంసమైంది. పట్ట పగలే ప్రమాదాలు జరుగుతుంటే రాత్రి సమయాల్లో క్షణక్షణం భయం భయంగా వాహనాలను నడపాల్సి వస్తోందని వాహనదారులు చెబుతున్నారు. కరకట్టకు ఒకవైపు కేఈబీ కెనాల్, మరోవైపు 20 అడుగుల లోతు పొలాలు ఉన్నాయి. ఎటు పడినా ఘోరమైన ప్రమాదం సంభవించే పరిస్థితులు నెలకొన్నాయి. కూటమి ప్రభుత్వమైనా తక్షణమే కరకట్ట రోడ్డుకు ప్యాచ్ వర్కులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

'ఎన్టీఆర్' కలెక్టర్ లక్ష్మీశ నేడు బాధ్యతల స్వీకరణ



(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : ఎన్టీఆర్ జిల్లా నూతన కలెక్టర్ లక్ష్మీశ సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. మహారాష్ట్రలో ఎన్నికల అబ్జర్వర్‌గా విధులు నిర్వహించిన ఆయన ఆదివారం రాత్రి విజయవాడ చేరుకున్నారు. బాధ్యతల స్వీకరణపై కలెక్టరేట్‌కు సమాచారం అందించారు. ఉదయం 10 గంటలకు లక్ష్మీశ ఎన్టీఆర్ కలెక్టరేట్ కార్యాలయానికి వస్తారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత జిల్లా ఉన్నతాధికారులు కలెక్టర్‌ను కలుస్తారు. ఆ తర్వాత నేరుగా 10.30 గంటలకు ఆయన కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ చాంబర్‌కు చేరుకుంటారు. అక్కడ జిల్లా అధికారులతో సమావేశమవుతారు. అనంతరం ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారు.

ఏలూరు కాలువలో మునిగి ఇద్దరు బాలురు మృతి

రెండు కుటుంబాల్లో విషాదం • బాపులపాడు మండలం సీతారాంపురంలో ఘటన

హనుమాన్‌జంక్షన్‌రూరల్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి) : ఏలూరు కాలువలో స్నానానికి దిగిన ఇద్దరు బాలురు మృతి చెందిన ఘటన బాపులపాడు మండలంలోని ఎ.సీతారాంపురం గ్రామంలో జరిగింది. వీరవల్లి ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... ఎ.సీతారాంపురానికి చెందిన రెడ్డి స్వప్న అనే మహిళ బట్టలు ఉతికేందుకు ఏలూరు కాలువకు వెళ్లగా ఆమెతో పాటు కుమారుడు రెడ్డి అజయ్(10), అతని స్నేహితుడు కోలా యశ్వంత్‌కృష్ణ(10) వెళ్లారు. ఆమె బట్టలు ఉతికే సమయంలో స్నానం చేస్తామంటూ కాలువలోకి దిగారు. అప్పటికే నిండుగా ప్రవహిస్తున్న కాలువ వారిని లాగివేయడంతో మునిగిపోయారు. ఒడ్డున ఉన్న తల్లి వారిని కాపాడాలంటూ అరుస్తూ తన వద్ద ఉన్న చీరను వారిని కాపాడేందుకు విసిరినా ఫలితం లేకపోయింది. స్థానికులు వెంటనే నీటిలో దూకి పిల్లలను బయటకు తీసుకువచ్చారు. కానీ అప్పటికే ఇద్దరు బాలురు మృతి చెందారు. మృతుల్లో ఒకరి తండ్రి కార్ డ్రైవర్‌గా జీవనం సాగిస్తుండగా, మరొకరి తండ్రి దినసరి వేతన కూలీ. ఇద్దరూ ఆయా కుటుంబాల్లో ఒక్కరే మగ సంతానం. ఆదివారం స్కూల్‌కు సెలవు కావడంతో ఆనందంగా ఆడుకుందామని కాలువవద్దకు వెళ్లిన ఇద్దరు బాలురు మృతి చెందడంతో వారి కుటుంబాల్లో విషాద ఛాయలు అలముకున్నాయి.



రెడ్డి అజయ్, కోలా యశ్వంత్‌కృష్ణ మృతదేహాల వద్ద కన్నీరుమున్నీరవుతున్న కుటుంబ సభ్యులు



వేణుగోపాలస్వామిని దర్శించుకుంటున్న సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ భట్టి

వేణుగోపాలుని సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భట్టి

కోడూరు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : కార్తీక మాసం సందర్భంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎస్.వి.ఎన్.భట్టి కుటుంబసమేతంగా హంసలదీవి బీచ్‌ని ఆదివారం సందర్శించారు. సాగరతీరాన పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం గ్రామంలో రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామిని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం సత్కరించి వేణుగోపాలస్వామి జ్ఞాపకం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేణుగోపాలస్వామి ఆలయాన్ని దర్శించుకోవటం నా పూర్వజన్మసుకృతం అని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక, అవనిగడ్డ జిఎఫ్‌సిఎం లంక గోపినాథ్, సబ్ కోర్టు జడ్జి బాబూ నాయక్, మొవ్వ న్యాయాధికారి రాజన్ ఉదయ ప్రకాష్, హైకోర్టు రిజిస్ట్రార్ లక్ష్మణరావు, జిల్లా ఏఆర్ అడిషనల్ ఎస్పీ సత్యనారాయణ, డిఎస్పీ మురళీధర్, సీఐ యువకుమార్, ఎస్ఐలు చాణిక్య, శ్రీనివాసరావు, తహసీల్దార్ శ్రీను నాయక్, కార్యదర్శి లీలా ప్రియాంక పాల్గొన్నారు. ఆయన వెంట జిల్లా న్యాయాధికారులు, ఏఆర్ అడిషనల్ జిల్లా ఎస్పీ తదితరులు పాల్గొన్నారు.



దుర్గమ్మ దర్శనానికి క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు

ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ

వన్‌టౌన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ దర్శనానికి కార్తీకమాసం ఆదివారం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు దుర్గామల్లేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తలనీలాలు సమర్పించి, కృష్ణానదిలో పవిత్ర స్నానాలు చేసి కొండపైన అమ్మవారిని దర్శించుకున్నారు. పలువురు భక్తులు పొంగళ్లు సమర్పించారు. ఆర్జిత సేవల్లో పాల్గొన్నారు. అనధికార దర్శనాలను కట్టడి చేసేందుకు క్యూలలో విధివిధానాలపై సిబ్బందికి అధికారులు పలు సూచనలు చేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా మహామండపం రెండో అంతస్థుతో పాటు మొదటి అంతస్థులో కూడా అన్నప్రసాద స్వీకరణకు ఏర్పాట్లు చేశారు.



దుర్గమ్మకు మంగళసూత్రం కానుక సమర్పిస్తున్న భక్తులు

దుర్గమ్మకు మంగళసూత్రాల కానుక..

విజయవాడ గొల్లపూడికి చెందిన వై.నాగరాజు కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారికి అలంకరణ నిమిత్తం 35 గ్రాముల మంగళసూత్రాలు కానుకగా ఆలయ సిబ్బందికి అందజేశారు.



కుటుంబసమేతంగా దుర్గమ్మను దర్శించుకున్న డీజీపీ


డీజీపీ ద్వారకా తిరుమలరావు కుమార్తె గాయత్రీ సోనాక్షి వివాహమైన సందర్భంగా ఆదివారం కుటుంబసభ్యులతో కలిసి కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. అధికారులు ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం అమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందచేశారు.

మల్లేశ్వరునికి సహస్రలింగార్చన

కార్తీకమాసోత్సవాల్లో భాగంగా ఆదివారం మల్లేశ్వరస్వామి ఆలయంలో సహస్రలింగార్చన సేవా కార్యక్రమం నిర్వహించారు. వేద పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా వేదమంత్ర సహితంగా సహస్రలింగార్చన నిర్వహించారు. స్వామివారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ప్రత్యేక అర్చనలు చేశారు.

ఆకట్టుకున్న భక్తిరంజని కార్యక్రమాలు

విజయవాడ శృతిలయ సాంస్కృతిక సమాఖ్య డాక్టర్ ఆకురాతి కోదండరామయ్య ఆదివారం దుర్గగుడి కళావేదికపై భక్తిరంజని కార్యక్రమాన్ని నిర్వహించారు. వయోలిన్‌పై పాలపర్తి ఆంజనేయశాస్త్రి, తబలాపై చిట్టిబాబులు సహకరించారు. చక్కని భక్తిరంజని కార్యక్రమంతో భక్తులను అలరించారు.



ట్రోఫీ అందుకుంటున్న విశాఖ జట్టు

అండర్-14 క్రికెట్ చాంపియన్ విశాఖ

విజయవాడ స్పోర్ట్సు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : మూలపాడు వేదిక గా ఏసీఏ పర్యవేక్షణలో జరుగుతున్న అండర్-14 మల్టీడేస్ అంతర్ జిల్లాల బాలుర క్రికెట్ చాంపియన్‌షిప్‌ను విశాఖ కైవసం చేసుకుంది. గుంటూరుతో జరిగిన మ్యాచ్‌ను విశాఖ డ్రా చేసుకోవడం ద్వారా అత్యధిక పాయింట్లతో విజేతగా అవతరించింది. నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు జరుగుతున్నాయి. విశాఖ జిల్లాకు ట్రోఫీని కేడీసీఏ సెక్రటరీ ఎం.రవీంద్రచౌదరి, చైర్మన్ పి.విజయ్‌కుమార్, కె.భరత్‌రెడ్డి, ఎం.కోటరెడ్డి, బి.మంగేష్‌లు అందజేశారు.

సమస్యలు పరిష్కరించండి

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వెతలెన్నో..

» రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్టీసీ ఎన్ఎంయూ వినతి

బస్‌స్టేషన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీలో విధులు నిర్వహిస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, ఆన్‌కాల్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావు ప్రభుత్వ ఉన్నతాధికారులను కోరారు. ఆదివారం విజయవాడలోని రాష్ట్ర కార్యాలయంలో జోన్‌లు, 26 జిల్లాల కమిటీ నాన్ ఆపరేషన్, కేంద్ర కార్యాలయం నుంచి హాజరైన ఉద్యోగులతో పాటు డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, ఆన్‌కాల్ డ్రైవర్లతో సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, ఆర్టీసీలో ఏళ్లతరబడి విధులు నిర్వహిస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వపరంగా వారికి రావాల్సిన సౌలభ్యాలు, సౌకర్యాల ఏర్పాటు గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జీవో ప్రకారం ప్రభుత్వం నిర్ణయించిన వేతనాలను వెంటనే అమలు చేయాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ చెల్లింపులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలన్నారు. ఎన్ఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు పీవీ రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీనివాసరాజు, సంయుక్త కార్యదర్శి రావి సుబ్బారావు, జోనల్ కార్యదర్శి ఎ.రామారావు, జిల్లా కార్యదర్శి సీహెచ్.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు



యూటీఎఫ్ జిల్లా మహాసభల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషిచేయండి

» పీడీఎఫ్ ఎమ్మెల్సీ లక్ష్మణరావు

గవర్నర్‌పేట : ఉపాధ్యాయుల పట్ల నిరంకుశ ధోరణి కారణంగానే గత ప్రభుత్వం ఓటమి పాలైందని పీడీఎఫ్ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. ఎన్టీఆర్ జిల్లా మహాసభలు ఆదివారం ఎంజీ రోడ్డులోని ఎంబీవీకెలో ఘనంగా జరిగాయి. యూటీఎఫ్ వ్యవస్థాపక నేత వి.రంగారావు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వం ఉద్యోగులను లెక్కచేయకుండా వ్యవహరించిందన్నారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఆలోచించాలని, తక్షణమే ఉద్యోగులకు ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. 12వ పీఆర్సీ కమిటీ సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించాలన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ, విద్యారంగాన్ని కాపాడటంలో ప్రభుత్వ పాత్ర ఎంతో ఉందని, జీవో 117ను రద్దు చేయాలని కోరారు. టీచర్స్ బదిలీ చట్టంపై సమగ్ర చర్చ జరిపి, ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలు తీసుకుని రూపొందించాలని కోరారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, యూటీఎఫ్ నేతలు కె.తిరుపతిరెడ్డి, సీహెచ్ పద్మావతి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, సుందరయ్య, నాదెండ్ల సీతారామాచారి, పి.వెంకటేశ్వరరావు, రామకోటేశ్వరరావు, కోడూరు నారాయణరావు తదితరులు ప్రసంగించారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది.



సెపక్‌తక్రా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

పథకాలను అందిపుచ్చుకోవాలి

» సెపక్‌తక్రా పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే గద్దె

విజయవాడస్పోర్ట్సు, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల అభ్యున్నతికి పలు నగదు పారితోషికాలను ప్రకటించిందని, క్రీడల్లో సత్తా చాటి ప్రభుత్వ పథకాలను అందుకోవాలని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. పటమట జిల్లా పరిషత్ స్కూల్‌లో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో 68వ రాష్ట్రస్థాయి బాలబాలికల సెపక్ తక్రా చాంపియన్‌షిప్ పోటీలను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. క్రీడల్లో పతకాలు సాధిస్తే ప్రభుత్వం తరపున నగదు బహుమతులే కాకుండా ఉద్యోగాల్లో కోటాను 2 నుంచి 3 శాతం పెంచారని గుర్తుచేశారు. సభకు జిల్లా క్రీడల కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా, మాజీ ఎమ్మెల్యే యలమంచిలి రవి, ఆక్వాడెవిల్స్ ఉపాధ్యక్షులు జి.సాంబశివరావు, హైకోర్టు న్యాయవాది ఎం.ఆనంద్‌కుమార్, హెచ్ఎం ఎంజీ సీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలుర విభాగంలో కృష్ణా, అనంతపురం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, విజయనగరం, నెల్లూరు, కడప, కర్నూల్, బాలికల విభాగంలో పశ్చిమగోదావరి, విశాఖ, నెల్లూరు, కర్నూల్, కృష్ణా, విజయనగరం, అనంతపురం, తూర్పుగోదావరి జట్లు క్వార్టర్స్ ఫైనల్స్‌కు చేరాయి.

ఆదర్శనీయుడు పట్టాభి

» మండలి బుద్ధప్రసాద్

మచిలీపట్నం టౌన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య సమరయోధుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య ముందుచూపుతో ఆంధ్రాబ్యాంకు, ఇన్సూరెన్స్ కంపెనీలు స్థాపించి పలువురికి ఆదర్శప్రాయంగా నిలిచారని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆంధ్రాబ్యాంకు రిటైర్డు ఉద్యోగుల సంఘం, పట్టాభి మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్టు, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, గాంధీ కస్తూరిబా సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టాభి సీతారామయ్య నివాసంలో ఘనంగా పట్టాభి జయంతి ఉత్సవాలు జరిగాయి. ఆంధ్రాబ్యాంకు వ్యవస్థాపక దినోత్సవం జరిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమర ఉద్యమంలో పట్టాభి సీతారామయ్య పాత్ర మరువలేనిదన్నారు. భారత కాంగ్రెస్‌లో సుదీర్ఘకాలం వర్కింగ్ కమిటీ బాధ్యతలు నిర్వర్తించిన ఏకైక తెలుగు వారు పట్టాభి అన్నారు. అప్పట్లో మచిలీపట్నంలోని పట్టాభి సీతారామయ్య ఇంటి వద్ద పలువురు స్వాతంత్ర్య ఉద్యమకారులతో సమావేశాలు జరిగేవన్నారు. గాంధీమహాత్ముడు రెండు పర్యాయాలు పట్టాభి సీతారామయ్య ఇంటికి వచ్చారన్నారు. గాంధీ కస్తూరి సేవా సంఘం ప్రతినిధి సింగరాజు గోవర్ధన్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు రీజనల్ మేనేజర్ వెంకట్రావు మాట్లాడుతూ, పట్టాభి సీతారామయ్య జయంతి ఉత్సవాల్లో యూనియన్ బ్యాంకు అధికారులు పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాజారాం, వివి కృష్ణారావు, కొండలరావు, జగన్‌మోహనరావులు మాట్లాడారు.



పట్టాభి సీతారామయ్య జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

పోలవరం కాల్వలో గల్లంతైన

మృతదేహం లభ్యం

» మరొకరి కోసం ఎస్డీఆర్ఎఫ్ గాలింపు

చిట్టినగర్/ఇబ్రహీంపట్నం/విజయవాడ రూరల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : ఈనెల 22న కొత్తూరు తాడేపల్లి సమీపంలోని పోలవరం కాలువలో గల్లంతైన ఇద్దరు యువకుల్లో ఒకరి మృతదేహం ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్ద కృష్ణా నదిలో లభ్యమైంది. ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది కాలువలో గాలింపు చర్యలు చేపట్టగా.. యువకులు గల్లంతైన ప్రాంతం నుంచి సుమారు 10 కిలోమీటర్లు అవతల ఫెర్రీ వద్ద శివతేజ(18) మృతదేహం కనిపించింది. విజయవాడ అజిత్‌సింగ్ నగర్ స్టైల్ ఆసుపత్రి ప్రాంతానికి చెందిన శివతేజ, మున్వర్‌తో పాటు ఆరుగురు ఇంజనీరింగ్ విద్యార్థులు 22వ తేదీన జక్కంపూడిలోని పోలవరం కాల్వలో స్నానానికి వెళ్లిన విషయం తెలిసిందే. వారిలో శివతేజ, మున్వర్ నీటిలో గల్లంతయ్యారు. కొత్తపేట పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం తల్లిదండ్రులకు అప్పగించారు. సోమవారం కూడా ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టనున్నట్టు తెలిపారు.



తండ్రికి అంతిమ సంస్కారం చేస్తున్న కుమార్తె

తండ్రికి కుమార్తె తలకొరివి..

కూచిపూడి, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : మగపిల్లలు లేని ఆ కుటుంబంలో కుమార్తె అన్నీ తానై తండ్రికి అంత్యక్రియలు నిర్వహించి రుణం తీర్చుకుంది. ఈ ఘటన మొవ్వ మండలం పెదపూడి గ్రామంలో ఆదివారం జరిగింది. పెదపూడి గ్రామానికి చెందిన తాతా అర్జునరావు (75) అనారోగ్యంతో మరణించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు దాసరి వాణి, కేసాని చైతన్య ఉన్నారు. కుమారుడు లేకపోవటంతో చిన్న కుమార్తె చైతన్య తండ్రికి అంత్యక్రియలు నిర్వహించింది. శ్రీకాకుళంలోని కృష్ణానది ఒడ్డున నిర్వహించిన అంత్యక్రియల కార్యక్రమంలో తలకొరివి పెట్టింది.

రైజ్ ఎన్ రైజ్ కార్తీక సందడి

» 2500 మందితో వనసమారాధన

పాయకాపురం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : కార్తీక మాసంలో పరమేశ్వరుడికి వెలిగించే జ్యోతి మన జీవితంలో పెనుమార్పులు తీసుకువస్తుందని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. అజిత్‌సింగ్‌నగర్‌లోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ రైజ్ ఎన్ రైజ్ ఆధ్వర్యంలో కొత్తూరు తాడుపల్లిలో కార్తీక వనసమారాధన కార్యక్రమం ఆదివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన జ్యోతి వెలిగించి పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ, గత ఎనిమిదేళ్లుగా తక్కువ ధరకు పేద, మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన ఇళ్ల స్థలాలను అందజేస్తున్న రైజ్ ఎన్ రైజ్ సంస్థ చైర్మన్ ఉప్పలపాటి ఉదయభాస్కరరాజును అభినందించారు. మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న మాట్లాడుతూ, ఎన్నో వెంచర్లను దిగ్విజయంగా పూర్తి చేసిన ఉదయ భాస్కర రాజు సేవా కార్యక్రమాల్లో కూడా ఎప్పుడు ముందుంటారని కొనియాడారు. కార్తీక వన సమారాధనలో 2500 మంది పాల్గొనగా మహిళలకు మెహందీ, టాటూలతో పాటు డ్యాన్స్ కార్యక్రమాలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ ఉప్పలపాటి ఉదయభాస్కరరాజు మాట్లాడుతూ, వనసమారాధనకు హాజరైన ప్రతి ఒక్కరిపై పరమ శివుడి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఉసిరి చెట్టు కింద సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో పెన్మత్స సత్యం, జనసేన నేత అమ్మిశెట్టి వాసు, రాధా రంగా మిత్రమండలి సభ్యుడు చెన్నుపాటి శ్రీను, టీడీపీ నేత జంపాల సీతారామయ్య, సంస్థ డైరక్టర్లు ఎంవీ నాగరాజు, ఎస్.సన్యాసిరావు, ఎ.పెద్దిరాజు, ఎంవీ కృష్ణారావు, వీసీ కుమార్, టి.రాజు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



వనసమారాధనలో ఎమ్మెల్యే బొండా ఉమాను సత్కరిస్తున్న రైజ్ ఎన్ రైజ్ సంస్థ ప్రతినిధులు

వైసీపీ నేత కుమారుడి ఆత్మహత్య!

» ఆకుల శ్రీనివాస్‌కు నేతల పరామర్శ

విద్యాధరపురం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : చదువులో ఒత్తిడికి లోనై వైసీపీ నేత ఆకుల శ్రీనివాస్ కుమార్ రెండో కుమారుడు రాజ్‌కుమార్ (30) ఆఫీసులో ఆదివారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఆకుల శ్రీనివాస్ కుమార్ ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు. నాగార్జున వీధిలోని రివర్‌షైన్ అపార్టుమెంట్‌లో ఆకుల శ్రీనివాస్ కుమార్ భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తెతో ఉంటున్నాడు. ఇతను వ్యాపారం చేస్తూ వైసీపీలో కీలకంగా వ్యవహరిస్తున్నాడు. ఇతని పెద్ద కుమారుడు విజయ్‌కుమార్ వ్యాపారం నిర్వహిస్తుండగా రెండవ కుమారుడు రాజ్‌కుమార్ ఎంబీబీఎస్ చదివి, ప్రస్తుతం నిమ్రా కాలేజీలో జనరల్ సర్జన్‌గా పనిచేస్తున్నాడు. ఆకుల శ్రీనివాస్ కుమార్‌కు బ్యాంక్ సెంటర్‌లోని ఆకుల రాజేశ్వరరావు వీధిలో కార్యాలయం ఉంది. ఈ క్రమంలో ఆదివారం ఉదయం రాజ్‌కుమార్ నిమ్రా కాలేజీకి వెళ్లి వస్తానని తల్లిదండ్రులకు చెప్పి ఇంటిలో నుంచి బయటకు వెళ్లాడు. కాలేజీ నుంచి భవానీపురం వచ్చి ఆఫీసు తాళాలు కావాలంటూ తండ్రి శ్రీనివాస్ కుమార్‌కు ఫోన్‌చేయగా, ఓ యువకుడి చేత తాళాలు ఇచ్చి పంపారు. కొద్దిసేపటికి శ్రీనివాస్ కుమార్ రాజ్ కుమార్‌కు ఫోన్ చేయగా, ఫోన్ లిఫ్ట్ చేయలేదు. దీంతో ఆయన ఆఫీసుకు వెళ్లి చూడగా ఆఫీసుకు తాళం వేసిఉంది. శ్రీనివాస్ కుమార్ వద్ద ఆఫీసు రెండవ తాళం ఉండటంతో తలుపు తీయటానికి ప్రయత్నించగా రాకపోకపోవటంతో బలవంతంగా తలుపు నెట్టి చూడగా రాజ్‌కుమార్ లోపల దుప్పటితో ఫ్యాన్‌కు ఉరివేసుకుని వ్రేలాడుతూ కనిపించాడు. ఆయన కిందకు వచ్చి స్థానికుల సహాయంతో రాజ్‌కుమార్‌ను కిందకు దించి చికిత్స నిమిత్తం గొల్లపూడిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లారు. డాక్టర్లు రాజ్ కుమార్‌ను పరీక్షించి అప్పటికే చనిపోయినట్టు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆసుపత్రికి వెళ్లి వివరాలు తెలుసుకుని మృతదేహాన్ని పోస్టు మార్టంనిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



రాజ్‌కుమార్ (ఫైల్)

ఆకుల శ్రీనివాస్‌కుమార్‌కు నేతల పరామర్శ

ఆకుల శ్రీనివాస్ కుమార్ రెండో కుమారుడు రాజ్ కుమార్ మృతి సమాచారం తెలుసుకున్న పలువురు రాజకీయ పార్టీ నాయకులు ఆయనకు ఫోన్‌చేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వైసీపీ నాయకులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అయోధ్య రామిరెడ్డి, మల్లాది విష్ణు, దేవినేని అవినాష్‌తో పాటు కాంగ్రెస్, టీడీపీ, వామపక్షాల నాయకులు ఆయనకు ఫోన్ చేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కాషాయికరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

» మాదం తిరుపతి

ధర్నాచౌక్, నవంబర్ 24 (ఆంధ్రజ్యోతి) : దేశవ్యాప్తంగా విద్యారంగంలో వస్తున్న కాషాయికరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని భారత ఐక్యవిద్యార్థి ఫెడరేషన్ (యూఎస్ఎఫ్ఐ) జాతీయ కన్వీనర్ మాదం తిరుపతి పిలుపునిచ్చారు. డిసెంబరు 14, 15 తేదీల్లో నిర్వహించనున్న మహాసభల ఆహ్వాన సంఘం సమావేశం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ జీడీపీలో 10శాతం విద్యకు కేటాయించాలని, రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీల బలోపేతానికి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ.3400 కోట్లను తక్షణమే విడుదల చేయాలన్నారు. సంఘం జాతీయ నేత తాడికొండ రవి, రాష్ట్ర కార్యదర్శి సందెపోగు ఉదయ్ కుమార్, ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి మద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలి

ధర్నాచౌక్ : సచివాలయ ఉద్యోగుల ప్రొబేషన్ పీరియడ్ (అప్రెంటీస్)కాలాన్ని సర్వీస్‌గా లెక్కించి నోషనల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాలని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలు ప్రభుత్వాన్ని కోరారు. సెలవు రోజుల్లో ఎటువంటి విధులు కేటాయించకుండా అధికారులకు స్పష్టమైన ఆదేశాలివ్వాలన్నారు. ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం జరిగిన జేఏసీ సమావేశంలో తాత్కాలిక కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో నేతలు మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ కొనసాగింపుపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. మధువర్తి రమేష్‌బాబు, బావుబారి క్రాంతికుమార్, మారుతిచంద్ర, పులిబండ్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు

జనవరి 5న హైందవ బహిరంగ శంఖారావ సభ

గన్నవరం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 5న కేసరపల్లిలో హైందవ బహిరంగ శంఖారావం సభను విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ సభ్యులు తెలిపారు. స్థానిక రోటరీ క్లబ్ ఆడిటోరియంలో సన్నాహక సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ150 ఎకరాల్లో జరిగే బహిరంగ సభకు సుమారు రెండు లక్షల మంది వరకూ వస్తారని తెలిపారు. హిందూవులందరికి హైందవ శంఖారావం సభ ప్రాముఖ్యతను, దేవాలయాల వ్యవస్థను బలపరిచే ఉద్దేశ్యంతో చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సహ ప్రాంత ప్రచారక్ జనార్ధన్ విశ్వహిందూ పరిషత్ ప్రాంత సంఘటన మంత్రి శ్రీనివాస రెడ్డి, చిగురుపాటి కుమారస్వామి, నాదెండ్ల మోహన్, సమర సత సేవ ఫౌండేషన్ ధర్మ ప్రచారక్ జై శంకర్ తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ చైర్మన్‌ను కలిసిన ఎంపీ కేశినేని శివనాథ్

వన్‌టౌన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ (చిన్ని) ఆదివారం హైదరాబాద్‌లో తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి.ఆర్. నాయుడును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. టీవీ-5 చైర్మన్‌గా ఇరు రాష్ట్రాల తెలుగు ప్రజలకు సుపరిచితులైన బి.ఆర్.నాయుడు స్వయంకృషి, పట్టుదల, నిబద్ధతకు ప్రతీక అని ఎంపీ కొనియాడారు. అనంతరం వీరు తిరుమలతో పాటు పలు రాష్ట్ర అభివృద్ధి అంశాలపై చర్చించారు.





సమావేశంలో పాల్గొన్న నేతలు

ముఖ్యమంత్రికి రజకుల సమస్యలు వివరిస్తాం..

» రజక చైతన్య సేవా సంస్థ

ధర్నాచౌక్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : రజకులకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పదవి కేటాయించడంపై రజక చైతన్య సేవా సంస్థ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు నేతలు కృతజ్ఞతలు తెలిపారు. నగరంలోని రాష్ట్ర కార్యాలయంలో రజక నేతల సమావేశం ఆదివారం జరిగింది. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా రజకులు కృషి చేశారని నేతలు గుర్తుచేశారు. సీఎం చంద్రబాబును కలిసి సమస్యలు వివరిస్తామని, తమకు న్యాయం జరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాకినాడ రామారావు, పొదిలి శ్రీనివాసరావు, కార్పొరేషన్ డైరెక్టర్ వల్లూరు మధుసూదన్, జనసేన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కినపల్లి లక్ష్మయ్య పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	110,119, 130
చికెన్ విత్ స్కిన్	200
చికెన్ స్కిన్‌లెస్	210

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 595

టీడీపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

కంకిపాడు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : తెలుగుదేశం పార్టీ చేపట్టిన సభ్యత్వ నమో దుకు విశేష స్పందన లభిస్తోందని ఆ పార్టీ నాయకులు యార్లగడ్డ రాజాబాబు అన్నారు. మం డలంలోని తెన్నేరులో ఆదివారం నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజాబాబు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి మంచిస్పందన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఉద్దండి కుటుంబరావు, లంక నాగబాబు, గంగాధరావు, ప్రేమ్‌రాజ్, కొండవీటి రాయుడు, నానారావు, దండమూడి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ఈడుపుగల్లులో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రొఫెసర్ రావి సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

యథేశ్ఛగా మట్టి తవ్వకాలు!

- వైసీపీ నేత ఆధ్వర్యంలో టిప్పర్లతో ఇటుక బట్టీలకు తరలింపు
- రెవెన్యూ, పోలీసు శాఖలకు వీరపనేనిగూడెం వాసుల ఫిర్యాదు

(గన్నవరం- ఆంధ్రజ్యోతి)

మండలంలోని వీరపనేనిగూడెం గ్రామంలో అక్రమ మట్టి తోలకాలు జరుగుతున్నాయి. గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు ఆధ్వర్యంలో స్థానిక ములకలమ్మ చెరువు వద్ద నుండి గడచిన రెండు రోజులుగా మట్టిని తరలిస్తున్నారు. దీనిపై అర్ధరాత్రి పెద్దపెద్ద లారీలు వినియోగించి మట్టిని గ్రామంలోని ఇటుక బట్టీలకు తరలిస్తుండటంతో రెవెన్యూ, పోలీసు శాఖలకు ఫిర్యాదులు వెళ్లాయి. గడచిన సంవత్సరాలుగా ఈ అక్రమ మట్టి వ్యాపారానికి అలవాటు పడ్డ నాయకుడే గడచిన సంవత్సరం ములకలమ్మ చెరువులోని మట్టిని పరిసరాల్లో పంట భూములు లీజుకు తీసుకుని వాటి లో అక్రమ మట్టి బ్యాంకులు ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పుడు ఆ మట్టిని వ్యాపార అవసరాల కోసం గుట్టుచప్పుడు కాకుండా రాత్రి వేళల తరలించటం గ్రామంలో చర్చకు దారి తీసింది. కనీసం ప్రభుత్వ శాఖల పర్మిషన్‌లు ఏమీ లేకుండా మట్టిని తరలించటం జరుగుతోంది. లక్షలాది ఇటుకలు తయారు చేసేందుకు గడచిన ఐదేళ్లుగా ఈ మట్టిని వినియోగిస్తున్నారు. మట్టి బ్యాంకుల నుండి రెవెన్యూ శాఖ పర్మిషన్ లేకుండా మట్టిని తరలించే వీలు లేదు. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న అక్రమ తరలింపును నిలిపివేయాలని ఆ గ్రామస్తులు ప్రభుత్వ శాఖలకు ఇప్పటికే ఫిర్యాదు చేశారు.



మట్టి తవ్వకాలు చేసిన ప్రాంతం

చర్యలు తీసుకుంటాం

మట్టి తరలింపుపై తగిన చర్యలు తీసుకుంటాం. మట్టి తరలింపుకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. అక్రమంగా మట్టి ఎవరు తరలించినా నేరమే. సిబ్బందిని పంపించి రిపోర్టు తీసుకుంటా. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి దాని బట్టి చర్యలు చేపడతాం.

- తహసీల్దార్ కేవీ శివయ్య

ద్విచక్ర వాహనం అపహరణ

హనుమాన్‌జంక్షన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : ఇంటి ముందు పార్కింగ్ చేసి న ద్విచక్రవాహనం (ఏపీ39 బీడీ 5058) అపహరణకు గురైన సంఘటన స్థానిక గుడివాడ రోడ్డులో ఆదివారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. స్థానిక గుడివాడ రోడ్డులో బేకరీ దుకాణం పక్క సందులో నివాసం ఉంటున్న పరుచూరి వర్మ శనివారం రాత్రి తన పల్సర్ ద్విచక్ర వాహనానికి తాళం వేసి ఇంటి ముందు పార్కింగ్ చేసి నిద్రపోయాడు. ఆదివారం ఉదయం చూసే సరికి వాహనం కనిపించలేదు. గుర్తుతెలియని వ్యక్తులు తన వాహనాన్ని అపహరించినట్లు గుర్తించి బాధితుడు జంక్షన్ పోలీసుల్ని ఆశ్రయించాడు.

గాయపడిన వ్యక్తి మృతి

ఉయ్యూరు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదారిపై చినఓగిరాల సెంటర్ సమీపాన శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన మస్తాన్ మృతి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్టు పట్టణ ఎస్సై విశ్వనాథ్ ఆదివారం తెలిపారు. చిన ఓగిరాలకు చెందిన మస్తాన్‌కు భార్య, తల్లి ఉన్నారని, ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తిస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

కేబుల్ వైర్ల కత్తిరింపుపై ఫిర్యాదు

పెనమలూరు, నవంబరు24(ఆంధ్రజ్యోతి): పెనమలూరులో తమ నెట్‌వర్క్‌కు సంబంధించిన కేబుల్ వైర్లను కత్తిరిస్తున్నారంటూ పొట్లూరి సాయిబాబు ఆదివారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ నెట్‌వర్క్‌కు చెందిన కేబుల్ వైర్లను పోరంకి సీతాపురం కాలనీ, పెనమలూరు హైస్కూలు సెంటరువద్ద, చిన్నగుడి వద్ద, పెదగుడి సెంటరులో గుర్తుతెలియని వ్యక్తులు కట్ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనివల్ల తమ సంస్థకు రూ. ఐదు లక్షల నష్టంతో పాటు తమ వినియోగదారులకు సిగ్నల్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నట్లు పేర్కొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారని ఫిర్యాదు

తమ కేబుల్ వైర్లు కత్తిరిస్తున్నావంటూ తనపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారని పోరంకిలో జేఎల్ఎం2గా విధులు నిర్వర్తిస్తున్న దుర్గారావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పెనమలూరు పెద్దగుడి సెంటరులో నిలుచుని ఉన్న తనపై ఆ వ్యక్తులు అకస్మాత్తుగా దాడి చేసి, చుట్టుప్రక్కల వాళ్లు రాగానే పరారైనట్లు ఫిర్యాదులో తెలిపాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.



భాస్కరరావుకు అవార్డు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసనాయుడు

రేమల్లె ఉపాధ్యాయుడికి అవార్డు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు సాంఘిక శాస్త్రాన్ని సులభంగా అర్థమయ్యేరీతిలో ఆసక్తి పెంపొందించేలా బోధించడంలో దారపురెడ్డి భాస్కరరావు అందించిన సేవలు నిరుపమానమని మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాస నాయుడు అన్నారు. రేమల్లె హైస్కూల్‌కు చెందిన సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు దారపురెడ్డి భాస్కరరావుకు రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఫోరం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2024ను ఆదివారం ఆర్జేడీ విజయభాస్కర్‌తో కలిసి అందజేసి సత్కరించారు. విజయ నగరంలోని హోటల్ లేక్‌వ్యూ ప్యాలస్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డు అందజేశారు.

వాసవీమాత ఆలయంలో ప్రత్యేక పూజలు

హనుమాన్‌జంక్షన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ఏలూరు రోడ్డులోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలోని వాసవిమాత ఆలయంలో ఆదివారం కార్తీకమాసం పురస్కరించుకొని మహారుద్రాభిషేకం, సామూహిక సత్యనారాయ స్వామివ్రతం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు దేవంబొట్ల శ్రీధర్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు కొనకళ్ల రాజశేఖర్, పాబోలు బధీరనాథ్, చామర్తి రాంబాబు, నారికమల్లి ప్రసాద్ తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



శ్రీశ్రీనివాస కళాశాలలో ఎన్‌సీసీ కేడెట్ల జెండా వందనం

ఘనంగా ఎన్‌సీసీ దినోత్సవం

ఉయ్యూరు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : ఏజీ అండ్ ఎస్‌జీఎస్ కళాశాల, శ్రీశ్రీనివాస విద్యాసంస్థల్లో ఆదివారం ఎన్‌సీసీ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కేడెట్లు డ్రిల్ నిర్వహించి, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. శ్రీనివాస విద్యాసంస్థల అధినేత పరుచూరి శ్రీనివాసరావు, నీలిమ జెండా వందనం చేశారు. ఏజీ అండ్ ఎస్‌జీఎస్ కళాశాల ఎన్‌సీసీ కేడెట్లు శిరిషా దివ్యాంగ బాలల పునరావాస కేంద్రంలో దుప్పట్లు, రోటరీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ శివనాథ్, ప్రత్యేక అధికారి సత్యనారాయణ ఎన్‌సీసీ ఆఫీసర్ పి. శ్రీరామ్‌తేజ పాల్గొన్నారు.



కూరగాయల వాహనానికి జెండా ఊపి పంపుతున్న మాజీ సర్పంచ్ గూడపాటి తులసీమోహన్

శ్రీశైలం దేవస్థానానికి కూరగాయల వితరణ

గన్నవరం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం దేవస్థానానికి రూ.1.50 లక్షల విలువైన కూరగాయలను గన్నవరం శివాలయం ఆధ్వర్యంలో ఆదివారం పంపించారు. శివాలయం వద్ద కూరగాయల వాహనానికి మాజీ సర్పంచ్ గూడపాటి తులసీమోహన్ పచ్చజెండా ఊపారు. కార్తీకమాసంలో శ్రీశైలం ఆలయంలో జరిగే అన్నదాన కార్యక్రమానికి కూరగాయలను పంపటం అదృష్టంగా భావిస్తున్నట్లు శివాలయం కమిటీ తెలిపింది. పట్టణ ప్రజల సహకారంతో నాలుగు టన్నుల కూరగాయలను సమీకరించామని తెలిపారు. కొణసాని నాగేశ్వరరావు, నెక్కలపూడి ఈశ్వరరావు, మండవ వెంకట ప్రభాకరరావు, జాస్తి శ్రీధర్, టీఎస్ఆర్‌కె ప్రసాద్, కాసన్నేని రంగబాబు, జాస్తి శ్రీనివాసరావు, తుమ్మల మురళీకృష్ణ, జాస్తి ఫణిశేఖర్ పాల్గొన్నారు.



రాఘవయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, కొండవీటి శివయ్య

కల్లు గీత కార్మిక నాయకుడు

జంపాన రాఘవయ్యకు ఘన నివాళి

కంకిపాడు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : కల్లు గీత కార్మికుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారుడు జంపాన రాఘవయ్య మృతి తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు అన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన రాఘవయ్య మృత దేహాన్ని ఆదివారం సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌టీయూసీ కృష్ణాజిల్లా అధ్యక్షులు కొండవీటి శివయ్య, చలసాని రాధాకృష్ణ, కొణతం సుబ్రహ్మణ్యం, పడవల మధుసూదనరావు, కొండలరావు, జంపాన రవి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు

పల్లె ప్రగతి పాదయాత్రలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : అర్హులందరికీ జనవరి నుంచి కొత్త పెన్షన్లు, రేషన్ కార్డులను కూటమి ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. ఆదివారం రెండో రోజు యనమలకుదురు ఇందిరానగర్ కాల్వ కట్టపై జరిగిన పల్లె ప్రగతి పాదయాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేద ప్రజలు ఎక్కువ శాతం నివసిస్తున్న కాల్వ కట్టలపై రోడ్లు, డ్రెయినేజీలు, మంచినీరు, బోర్లు తదితర అంశాల అభివృద్ధిపై ప్రధానంగా దృష్టి సారించామని, గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాలను అభివృద్ధి దిశగా తీసుకెళ్లనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఒక ప్రాంతంలో వేసిన బోరు ఫెయిలయినట్లు తన దృష్టికి వచ్చిందని, దాని స్థానే మరో బోరు మంజూరునకు కృషి చేస్తామని తెలిపారు. వీలైన పనులన్నీ అధికారులకు నివేదించి పూర్తి చేయిస్తామని, వీలు కాని పనులను ఎందుకు వీలు కాలేదో కూడా లబ్ధిదారులకు తెలియపరుస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు అనుమోలు ప్రభాకరరావు, వెలగపూడి శంకరబాబు, అనంతనేని ఆజాద్, పీతా గోపీచంద్, వడ్డీ జీవా, సంగెపు రంగారావు, అంగిరేకుల మురళి, శొంఠి శివరాంప్రసాద్, వెలగపూడి బాబూరావు, పండల రజిని, దండమూడి సాయి సుధ, వీరంకి కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.



యనమలకుదురు ఇందిరానగర్ కాల్వకట్టపై ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

నూజివీడు న్యాయాధికారి ప్రత్యేక పూజలు

హనుమాన్‌జంక్షన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : నూజివీడు 15వ ఏడీజే కోర్టు న్యాయమూర్తి శైలజా తన కుటుంబ సభ్యులతో ఆదివారం జంక్షన్‌లోని పలు దేవాలయాలను దర్శించారు. ముందుగా స్థానిక అభయాంజనేయ స్వామిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రామాచార్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి వారి ఆశీస్సులతో పాటు తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం బాపులపాడు మల్లికార్జున స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ అర్చకులు శ్యామ్ స్వామి వారి ఆశీస్సులు, తీర్థ ప్రసాదాలు అందించారు.



బాపులపాడు శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న న్యాయాధికారి శైలజా

టీడీపీ శ్రేణులకు న్యాయం జరగాలి : దయాల

- జంక్షన్ పీఎస్‌లో మాజీ ఎమ్మెల్యే వంశీపై కేసు నమోదు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి) : పార్టీ మారక పోవడంతో ఆస్తులను ధ్వంసం చేసి దౌర్జన్యానికి పాల్పడిన మాజీ ఎమ్మెల్యే వంశీ, ఆయన ఆదేశాలు పాటించిన తహసీల్దార్, రెవెన్యూ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుని వైసీపీ ప్రభుత్వ దౌర్జన్యకాండకు నష్టపోయిన టీడీపీ శ్రేణులకు న్యాయం జరగేలా చూడాలని టీడీపీ మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు అన్నారు. తిప్పనగుంట మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు మాదాల శ్రీనివాసరావుకు చెందిన ఫెర్టిలైజర్ షాప్‌ను ధ్వంసం చేసిన ఆరుగొలనులో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాదాల మాట్లాడుతూ, వైసీపీలోకి రావాలని మాజీ ఎమ్మెల్యే వంశీ తనను బలవంతం చేశారని, తాను పార్టీ మారనని చెప్పడంతో అప్పటి తహసీల్దార్ నరసింహారావు, రెవెన్యూ సిబ్బందిని అడ్డుపెట్టుకుని మాజీ ఎమ్మెల్యే వంశీ తనపై దౌర్జన్యానికి దిగడంతో పాటు సుమారు రూ.కోటి రూపాయల విలువైన ఎరువులు, పురుగు మందుల షాపును ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అర్ధరాత్రి కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నాకు జరిగిన అన్యాయంపై శనివారం హనుమాన్ జంక్షన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కార్యదర్శి పుట్టా సురేష్, తెలుగురైతు మాజీ మండల అధ్యక్షుడు కొమ్మారెడ్డి రాజేష్, తుమ్మల బ్రహ్మాజీ, మొవ్వా వేణుగోపాల్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

● మాదాల శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు మాజీ ఎమ్మెల్యే వంశీ, రెవెన్యూ అధికారులపై కేసు నమోదు చేసినట్లు హనుమాన్‌జంక్షన్ ఎస్సై సురేష్ తెలిపారు.

యోగా ఉత్తమ జీవన విధానం

ఉయ్యూరు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : యోగా కేవలం వ్యాయామమే కాక ఉత్తమ జీవన విధానమని సీనియర్ పాత్రికేయుడు, యోగా గురువు డి.రాధాకృష్ణమూర్తి, ఉయ్యూరు నగర పంచాయతీ కమిషనర్ పి.వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక గ్రంథాలయరోడ్డులో సాత్విక్ యోగా చారిటబుట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సమావేశంలో యోగా వల్ల ప్రయోజనాలను సవివరంగా తెలియచేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు కుటుంబరాజు, కార్యదర్శి శ్రీనివాసగౌడ్, ట్రస్ట్ వ్యవస్థాపకుడు జి.కృష్ణ, వైస్ ప్రసిడెంట్ శివకాళిదాసు, లక్ష్మీనాగభూషణరావు, ప్రభుత్వ వైద్యశాల ఇన్‌చార్జి చైర్‌పర్సన్ జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉంగుటూరులో ఎమ్మెల్సీ ఓటర్లు 1123మంది

ఉంగుటూరు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా మండలంలో 1123మంది పట్టభద్రుల ఓటర్లు నమోదయ్యారని, ఇందులో 647మంది పురుషులు, 476 మహిళలు వున్నారని తహసీల్దార్ జాలాది విమలకుమారి ప్రకటించారు. మండల కేంద్రమైన ఉంగుటూరు జడ్పీహైస్కూల్‌లో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.

బాల్యవివాహాలు సాంఘిక దురాచారం

ఉయ్యూరు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : లింగ ఆధారిత హింసకు వ్యతిరేక జాతీయ ప్రచారంలో భాగంగా ఉయ్యూరులో ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో జీఎస్‌వి శేషగిరిరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ, బాల్యవివాహాలు సాంఘిక దురాచారం, నేరమని, బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌గా అవతరించడానికి అందరం కృషి చేద్దామన్నారు. ఏపీఎం అమలేశ్వరరావు, వీవోలు, సీసీలు పాల్గొన్నారు.



బాల్య వివాహాలకు వ్యతిరేక ర్యాలీలో మహిళల ప్రతిజ్ఞ



నిరసన కార్యక్రమంలో ఐద్వా, డీవైఎఫ్‌ఐ నాయకులు

లా కళాశాల విద్యార్థినికి న్యాయం చేయాలి

పెనమలూరు, నవంబరు24(ఆంధ్రజ్యోతి): విశాఖపట్నంలో లా చదువుతున్న విద్యార్థినిని తోటి విద్యార్థులు నమ్మబలికి అత్యాచారం చేసిన ఘటనలో విద్యార్థినికి ప్రభుత్వం న్యాయం చేయాలని మండల ఐద్వా, డీవైఎఫ్‌ఐ సంఘాలు ఆదివారం డిమాండ్ చేశాయి. పోరంకి కార్మికనగర్ కట్టపై ఇరు సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఐద్వా కార్యదర్శి పాతాళ లక్ష్మి, సీఐటీ యూ కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ, అత్యాచారం చేసిన ఆనంద్, జగదీష్, రాజేష్‌లను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీ లక్ష్మీనారాయణ, సోమశేఖర్, దుర్గాప్రసాద్, పీ కృష్ణ, సిహెచ్ భవాని, రవణమ్మ, లావణ్య, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

యువత సేవాగుణం అలవరుచుకోవాలి

ఉయ్యూరు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : యువత సేవాగుణం అలవరుచుకోవాలని పట్టణ ఎస్సై జి.విశ్వనాథ్ అన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నేరెళ్ల తేజ జన్మదినం పురస్కరించుకుని తేజ డిజిటల్స్ ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పేదలు, వృద్ధులకు దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ జిల్లా క్యాబినెట్ డిప్యూటీ సెక్రటరీ నూకల సాంబశివరావు, జోన్ చైర్‌పర్సన్ ఎండీ ఇస్మాయిల్, దినవహి ప్రసాద్, రాంబాబు, వూర కిశోర్‌కుమార్, హసన్ అహ్మద్ పాల్గొన్నారు.



పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎస్సై

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

టీటీడీ పాలక మండలి సభ్యుడు అక్కిన మునికోటేశ్వరరావు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి) : హిందూ సంస్కృతి, సంప్రదాయాలను నిలబెడుతూ, పరస్పర సహకారంతో సామాజిక సేవలందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీటీడీ పాలక మండలి సభ్యుడు అక్కిన మునికోటేశ్వరరావు అన్నారు. కొత్తపల్లి శివారులోని అక్కినేని రాజా తోటలో ఆదివారం నిర్వహించిన అక్కినేని, అక్కిన ఆత్మీయ వనసమారాధన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అక్కినేని వెంకటేశ్వరరావు, బెనర్జీ, రాఘవేంద్ర రావు, నాగమణి, నారాయణరావు, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



మునికోటేశ్వరరావును సన్మానిస్తున్న అక్కినేని కుటుంబ సభ్యులు

● వీరవల్లిలో సత్యదేవ గౌడ సంఘం ఆధ్వర్యంలో వేణుగోపాలస్వామి దేవాలయ ఆవరణలో వనసమారాధన ఘనంగా నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు మోర్ల కనకారావు, కార్యదర్శి మోర్ల ఆంజనేయులు, ఏడుకొండలు ఆధ్వర్యంలో దెందులూరు నియోజకవర్గ టీడీపీ మహిళానేత పల్లగాని దుర్గ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఉల్లాసంగా పద్మశాలీయుల వనసమారాధన

ఉయ్యూరు : స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఆదివారం ఉయ్యూరు పద్మశాలీయుల కార్తీక వనసమారాధన ఆట పాటలతో ఉల్లాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో మహిళలు, బాల బాలికలు పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు. గొట్టుముక్కల బోస్, తుమ్మలచర్ల శ్రీధర్ ఇతర కమిటీ సభ్యులు పాల్గొని ఉత్సాహంగా గడిపారు.

సందడిగా వాకర్స్ వనసమారాధన

గన్నవరం : గన్నవరం వాకర్స్ అసోసియేషన్ వనసమారాధన ఆదివారం సందడిగా జరిగింది. చిన అవుటపల్లి పరిధిలోని పామాయిల్‌తోటలో ఆటలు, పాటలు, డ్యాన్స్‌లు చేశారు. గొల్లనపల్లి హైస్కూల్ హెచ్ఎం కెఎస్ జగదీశ్వరరావు క్విజ్ పోటీలను నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు కేవీ ఆర్ కిషోర్, జి.రవిబాబు, పి.వెంకయ్య, బ్రహ్మారెడ్డి, కోటేశ్వరరావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE
» బంగారము బ్యాంకులలో, ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్ సంప్ర : 88024 89999
AJB-194350

WANTED
» Multipurpose Health Asst/PRO - (M) -1 Qul: 10th / Inter / Degree (F) nurse-1 Qul: ANM/ GNM - Fresher Sal: Negotiable SLN HOSPITALS, VJA ✆ 96669 47666 / 0866-2470032
AJB -366

TO-LET COMMERCIAL
» గొల్లపూడి, ఆంధ్రహాస్పిటల్ ప్రక్కన, హైదరాబాద్ నేషనల్ హైవేకు దగ్గర, 380 చ.గ.లో నిర్మించిన గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్, పెంట్ హౌస్ గల 3300 చ.అ.ల బిల్డింగ్ ఆఫీస్, గోడౌన్, రెసిడెన్సీలకు ఫ్లోర్ వైజు అద్దెకు ఇవ్వబడును ✆ 92464 77569
AJB -194298

EDUCATION
» శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.Com, MBA, MCA, ✆ 99493 08940
AJB-225655

BUSINESS OFFER
» నిత్యం రద్దీగా ఉండే విజయవాడ, రాజీవ్ గాంధీ పార్క్‌లో ఫుడ్ స్టాల్స్ & షాప్స్ బిజినెస్ కొరకు సంప్రదించండి. 903 007 1111, 961 837 1111
AJB-194343

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడిఎటి

LAND FOR SALE
» NH 65, ఆనుకొని కొనతనపాడు గ్రామం, దావులూరు టోల్ గేట్ సమీపంలో ప్లాట్స్ & కమర్షియల్‌కి ఉపయోగించే 1.1 ఎకరం అమ్మకానికి కలదు. ✆ 90597 85978, 86393 51354
AJB - 194371

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5% Extra
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ॥ 290/-
కలర్ 30% EXTRA
1 టౌన్: 99854 09286, పటమట, పెనమలూరు : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777 మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733, గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా...?



మీ కుటుంబ సభ్యులలో
మీ బంధుమిత్రులలో
మీ సహోద్యోగులలో
ఎవరైనా పదవీ విరమణ చేస్తున్నారా?
అయితే వారికి తీపి గుర్తుగా
'ఆంధ్రజ్యోతి' ద్వారా అందించండి
ఆత్మీయ శుభాకాంక్షలు
GST 5% Extra

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.
అందిస్తోంది
25% సిటీ / జిల్లా ప్రకటనలకు డిస్కౌంట్
15% జోన్ ప్రకటనలకు డిస్కౌంట్
పటమట : 99854 11868, 1 టౌన్ : 99854 09286
ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777, పెనమలూరు : 99854 09240
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	110, 119, 130
చికెన్ విత్ స్కిన్	200
చికెన్ స్కిన్‌లెస్	210

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.595

గుడ్లవల్లేరు, డోకిపర్రుల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పర్యటన నేడు

గుడ్లవల్లేరు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు గ్రామాల్లోని ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవారం పాల్గొననున్నారు. తొలుత గుడ్లవల్లేరు ఇందిరా కాలనీలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించనున్నారని టీడీపీ గ్రామాధ్యక్షుడు పల్లెం నరసింహారావు తెలిపారు. డోకిపర్రులో గంగానమ్మ ఆలయ శిఖర ప్రతిష్ఠ, రామాలయ మండప శంకుస్థాపన, పుట్టలమ్మ ఆలయ మండప ప్రారంభోత్సవాల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో పాటుగా ఎస్‌డబ్ల్యూసీ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావులు పాల్గొనున్నారని టీడీపీ నాయకులు వెల్లంకి ఉమాశంకర్ తెలిపారు.

జిల్లాస్థాయి సంప్రదాయ నృత్య పోటీలు 27న

గుడ్లవల్లేరు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : అంగలూరు డైట్ కళాశాల వేదికగా ఈ నెల 27వ తేది బుధవారం ప్రభుత్వం నిర్వహించే జిల్లాస్థాయి సంప్రదాయ జానపద నృత్య పోటీలు బాలరంగ్ నిర్వహించనున్నామని డైట్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. తప్పెటగుళ్ళు, కర్రసాము, చెంచులవేట,. దింసా, జాలరీ, బంజారా అంశాలలో ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు ఇతర వివరాలకు డైట్ లెక్చరర్ ఎస్.జయశ్రీని 8328214217 ఫోన్ ద్వారా సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వనసమారాధన

గుడివాడ రూరల్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి) : మండలంలోని చిన్న ఎరుకపాడులోని అష్టలక్ష్మీ దేవాలయంలో ది గుడివాడ రిటైల్ ఫ్యాన్సీ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వనసమారాధన నిర్వహించారు. తొలుత ఉసిరిచెట్టుకు దీపారాధన చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామి ఆలయంలో గోశాలలో గోపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ,మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



అధ్వానంగా ఉన్న డొంకరోడ్డు

రజకులపేట రోడ్డు అభివృద్ధి చేయాలి

పెదపారుపూడి రజకులపేట నుంచి విజయవాడ- గుడివాడ ఆర్ అండ్ బి రహదారిని కలిపే డొంకరోడ్డు అధ్వానంగా ఉందని స్థానికులు వాపోతున్నారు.

(పెదపారుపూడి - ఆంధ్రజ్యోతి) : పెదపారుపూడి రజకులపేట నుంచి విజయవాడ- గుడివాడ ఆర్ అండ్ బి రహదారిని కలిపే డొంకరోడ్డు అధ్వానంగా ఉందని స్థానికులు తెలిపారు. వాహనదారులు ఈ మార్గంలో విజయవాడ వెళ్లటానికి దగ్గరగా ఉంటుందని, రైతులు తమ ధాన్యాన్ని, వరిగడ్డ తోలుకోవటానికి, వ్యవసాయ పనుల నిమిత్తం కూడా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ డొంక రోడ్డును బాగు చేయాలని గ్రామస్థులు, రైతులు కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి

రజకుల పేట నుంచి ఆర్ అండ్ బి రోడ్డు విజయవాడ- గుడివాడ రోడ్డు కలుస్తుందని, జమీదింట కుర్రు, వానపాముల, వెంట్ర ప్రగడ గ్రామాలకు వెళ్లాలంటే దగ్గరగా ఉంటుంది. ఈ డొంక రోడ్డును 15 సంవత్సరాల క్రితం రామోజీ ఫౌండేషన్ ద్వారా నిర్మించారు. ఈ డొంక రోడ్డు ద్వారా రైతులు ధాన్యం, వరిగడ్డి, ఎరువులు తోలుకోవటానికి ఎంతగానో ఉపయోగపడింది. ప్రస్తుతం అధ్వాన్నస్థితికి చేరుకోవటంతో ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి రోడ్డును అభివృద్ధి చేయాలి.



గారపాటి వీర నాగబాబూరావు



గజమాలతో సత్కరిస్తున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి



పట్టణ వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో.....

ఘనంగా యలవర్తి జన్మదిన వేడుకలు

గుడివాడ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ మాజీ చైర్మన్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. స్థానిక రాజేంద్రనగర్‌లోని ఆయన స్వగృహంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, కూటమి నేతలతో కలిసి అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేశారు. హైదరాబాదు వెళ్లిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఫోన్‌లో యలవర్తికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గజమాలలు, జ్ఞాపికలు, శాలువాలతో కూటమి నాయకులు, అభిమానులు యలవర్తిని ఘనంగా సత్కరించారు. విశ్వభారతి విద్యా సంస్థల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి మాట్లాడుతూ ఏళ్లు గడుస్తున్నా ఉత్సాహం తగ్గకుండా గుడివాడ అభివృద్ధికి, పార్టీ అభివృద్ధికి యలవర్తి అహర్నిశలు కృషి చేస్తున్నా రన్నారు. సోదర సమానుడైన యలవర్తి మరిన్ని పదవులను అలంకరించాలని, మరిన్ని పుట్టినరోజులను ఆనందంగా చేసుకోవాలన్నారు. జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ మాట్లాడుతూ ప్రజాచైర్మన్‌గా యలవర్తి మున్సిపాల్టీని అభివృద్ధి బాట పట్టించారన్నారు. చైర్మన్‌గా అభివృద్ధి చేశారో అదే రీతిలో స్టేడియంను అంతర్జాతీయ పోటీలకు వేదికగా అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు యలవర్తి మాట్లాడుతూ, పుట్టినరోజు సందర్భంగా తనకు ఆశీస్సులందించిన ప్రతి ఒక్కరికి దన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంతో పాటు గుడివాడ కూడా ప్రగతిపథంలో దూసుకుపోతుందన్నారు. అనంతరం స్థానిక భీమేశ్వరస్వామి దేవస్థానంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్‌లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వసంతవాడ దుర్గారావు, పొట్లూరి కృష్ణారావు, అడుసుమిల్లి శ్రీనివాసరావు, నెరుసు చింతయ్య, నాయకులు కంచర్ల సుధాకర్, వడ్డాది నాగరాజు, మిక్కిలినేని రమేష్, సయ్యద్ జబీన్, రెడ్డి షణ్ముఖ్, రామదేను వేణుబాబు, జనసేన నాయకులు సాయన రాజేష్, పట్టణాధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, పలు స్వచ్ఛంద, సామాజిక సంస్థలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఉండాలి

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు

గుడివాడ, నవంబరు 24(ఆంధ్రజ్యోతి) : విజయదుర్గ అమ్మవారి ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఎల్లపుడు ఉండాలని, పట్టణ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు ఆకాంక్షించారు. ఆదివారం స్థానిక కొత్తపేటలోని విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రుల అన్నసమారాధనను రావి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీవిఘ్నేశ్వర స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ సాయన రాజేష్, జనసేన పట్టణాధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, నాయకులు కందుల రవి, కామధేను వేణుబాబు, అల్లూరి వేణు, ధనాల నాగరాజు, వసంతవాడ దుర్గారావు, దేవస్థాన కమిటీ సభ్యులు, భక్త బృందం, భక్తులు పాల్గొన్నారు.



ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి

కేన్సర్ నిర్ధారణ పరీక్షలు అభినందనీయం

కాపు సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు ఉచిత వైద్యశిబిరంలో ఖరీదైన కేన్సర్ నిర్ధారణ పరీక్షలను ఉచితంగా నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు కొనియాడారు. ఆదివారం స్థానిక కాపు కల్యాణ మండపంలో గుడివాడ కాపు సేవాసమితి ఆధ్వర్యంలో అను ఆసుపత్రి వైద్య నిపుణుల పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్యశిబిరాన్ని రావి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, సేవాసమితి వ్యవస్థాపకులు పొన్నూరు రామకృష్ణ, అధ్యక్షులు ప్రసాద్, కార్యదర్శి ఆత్మూరి మల్లేశ్వరరావు, సేవాసమితి పెద్దలు శాయన గాంధీ, నున్న పూర్ణ, ఆళ్ళ చెన్నకేశవరావు, వెంకట రామారావు, జనసేన నాయకులు శ్రీనివాసరావు, రాజేష్, టిడిపి నాయకులు అల్లూరి వేణు, వైద్య నిపుణులు,పాల్గొన్నారు.

ఘనంగా ఎన్‌సీసీ దినోత్సవం

గుడివాడ, నవంబరు 24(ఆంధ్రజ్యోతి) : స్థానిక ఎఎన్‌ఆర్ కళాశాలలో ఆదివారం ఎన్‌సీసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్‌సీసీ 'బి' సర్టిఫికెట్‌కు హాజరైన 42మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. వీరికి సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల పాలకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్.ఆర్.కె ప్రసాద్, కె.ఎస్ అప్పారావు మాట్లాడుతూ, దేశ సేవ చేయడానికి ఎన్‌సీసీ కేడెట్స్ భాగస్వామ్యులు కావాలని కోరారు. ఆర్మీలో ప్రవేశానికి ఎన్‌సీసీ 'సి' సర్టిఫికేట్‌లో 'ఎ' 'బి' గ్రేడు పొందినవారు సర్వీస్ సెలక్షన్ బోర్డు ద్వారా నేరుగా ఆర్మీలో ఉద్యోగావకాశాలు పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.జె.ఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్ పద్మజ, ఎన్‌సీసీ అధికారి యమ్.డి సలీమ్, ఎన్‌సీసీ కేడెట్స్ , తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌సీసీ కేడెట్‌తో ఎఎన్‌ఆర్ కళాశాల పాలకవర్గ సభ్యులు

అదానీ, తోడు దొంగలను అరెస్టు చేయాలి : సీపీఎం

గుడివాడ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : అదానీతో పాటు తోడు దొంగలను తక్షణమే అరెస్టు చేయాలని సీపీఎం పట్టణాధ్యక్షులు ఆర్‌సీపీ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక నెహ్రూచౌక్ సెంటర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ కుంభకోణంలో కోట్లాది రూపాయలు దోచుకున్న అదానిని, అతని దగ్గర లంచాలు తీసుకున్న ద్రోహులను వెంటనే అరెస్టు చేయాలన్నారు. కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనకేసుకోని రావడం దారుణమన్నారు. అదానీతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి టి.లక్ష్మణరావు, ఐద్వా పట్టణ కార్యదర్శి పి.రజిని, నాయకులు ఆర్. కొండ, లంకా సురేంద్ర, విజయ్‌కుమార్, వెంకట్రావు, రాంబాబు, హుసేన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి ప్రజా మద్దతు

గుడివాడ, నవంబరు 24(ఆంధ్రజ్యోతి) : ఏ రాష్ట్రమైన, ఏ ఎన్నికైలన జరిగితే భారతీ య జనతా పార్టీ విజయానికి చిహ్నంగా మారిపోతుందని బీజేపీ జిల్లా అధ్యక్షులు గుత్తికొండ శ్రీరాజబాబు అన్నారు. ఆదివారం స్థానిక బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నిన్న జరిగిన మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికల ఫలితాల్లో ఎన్‌డీఏ కూటమి మహారాష్ట్రలో 3వ సారి విజయదుందుభి మోగించిందన్నారు. దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల్లో ఎన్‌డీఏ కూటమి 18 రాష్ట్రాల్లో అధికారంలో ఉందన్నారు. త్వరలోను మిగిలిన రాష్ట్రాల్లో బీజేపీ కూటమి అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి వాసిరెడ్డి మనోజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్, జిల్లా నాయకులు సూరే గాంధీ, శలంకాయల లీలాకుమారి, పట్టణ, రూరల్ మండలాల అధ్యక్షులు యర్రపోతు అర్జున్, శీలం ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.



భద్రిరాజుపాలెం జాతరలో జరుగుతున్న ఘర్షణ

గంగానమ్మ జాతరలో ఘర్షణ

తోట్లవల్లూరు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : భద్రిరాజుపాలెంలో ఆదివారం గంగానమ్మ జాతరలో టీడీపీ, వైసీపీ కార్యకర్తల మధ్య ఘర్షణలు జరిగాయి. గంగానమ్మ గుడిచుట్టూ వాహనాలు తిప్పే విషయంలో ఇరు పార్టీల కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. దీంతో టీడీపీ కార్యకర్తల చొక్కాలు చిరిగాయి. టీడీపీ వాహనాలు తిరగటంపై వైసీపీ వారు అభ్యంతరం చెప్పి గొడవకు దిగారని టీడీపీ కార్యకర్తలు చెబుతున్నారు. గొడవ సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎస్సై ఎం అర్జునరాజు, సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేసి గొడవలు తీవ్రం కాకుండా చర్యలు తీసుకున్నారు.

కారు ఢీకొని చిరు వ్యాపారి మృతి

పమిడిముక్కల, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : విజయవాడ - మచిలీపట్నం జాతీయ రహదారిపై గురజాడ సమీపాన ఆదివారం కారు ఢీ కొని జంపాన సుబ్రమణ్యం (52) అక్కడికక్కడే మృతి చెందాడు. పమిడిముక్కల పో లీసుల వివరాల ప్రకారం.. గురజాడ గ్రామానికి చెందిన జంపాన సుబ్రమణ్యం కొబ్బరి బొండాలు, అరటిపళ్ల అమ్ముతూ జీవిస్తుంటాడు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం గురజాడ వద్ద రోడ్డుదాటుతుండగా విజయవాడ నుండి మచిలీపట్నం వైపు వెళ్లే కారు ఢీ కొని మృతి చెందాడు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేశారు.

సమస్యల పరిష్కారంపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా

తోట్లవల్లూరు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : పామర్రు నియోజకవర్గంలో ధాన్యం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా తెలిపారు. ఆదివారం ఆంధ్రజ్యోతితో ఫోన్‌ద్వారా ఆయన మాట్లాడారు. మిల్లుల వద్ద ధాన్యం స్టాక్ ఉందనే కారణం తో రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని తీసుకెళ్లేందుకు వాహనాలను పంపటంలో సమస్య ఉందని, మరోవైపు తుఫాను హెచ్చరికలతో రైతులు ఆందోళన చెందుతున్నారని కుమార్ రాజా అన్నారు. యంత్రాలతో కోసిన ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టి అధికారుల కోసం రైతులు ఎదురుచూస్తున్నారని, అలాగే కోతలు కోసి ఉన్నారని చెప్పారు. నియోజకవర్గంలో ధాన్యం రైతులకు ఎలాంటి ఇబ్బంది ఎదురైనా అధికారులు తన దృష్టికి తీసుకు వస్తే తనవంతు సహకారం అందిస్తానని, అలాగే అధికారులు తగిన అప్రమత్తతతో పనిచేయాలని ఎమ్మెల్యే కుమార్ రాజా కోరారు. ధాన్యం డబ్బులు వెంటనే ప్రభుత్వం విడుదల చేస్తోందన్నారు.

ఓటు నమోదును సద్వినియోగం చేసుకోవాలి

కూచిపూడి, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని యువ ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కె.మస్తాన్ పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటర్ల నమోదు, చేర్పులు, మార్పులు తదితర అంశాలకు సంబంధించి రెండు రోజులపాటు నిర్వహించిన నమోదు కార్యక్రమం ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మండలంలోని పెదపూడి, మొవ్వ, మొవ్వపాలెం, వేములమడ గ్రామాల్లోని నమోదు కేంద్రాలను పరిశీలించి బీఎల్‌వోలకు పలు సూచనలు చేశారు. సీనియర్ అసిస్టెంట్ రామ్మోహనరావు, డీటీ రఘురామ్, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ జగన్మోహనరావు, ఆర్ఐ విజయదుర్గ తదితరులు నమోదు ప్రక్రియను పరిశీలించారు.



ఓటు నమోదును పరిశీలిస్తున్న మస్తాన్

బుడమేరులో పడి ఒకరి మృతి

నందివాడ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): నందివాడ మండలం కుదరవల్లి గ్రామానికి చెందిన నందమూరి ఇశ్రాయేలు (51) ఆదివారం ఉదయం ప్రమాదవ శాత్తు బుడమేరులో పడి మృతి చెందారు. పశువులకు గడ్డి కోసేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి బుడమేరు కాలువలో పడి నీటమునిగి ప్రాణాలు విడిచాడు. నందమూరి ఇశ్రాయేలుకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. మృతదేహాన్ని గుడివాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృత దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

మడకాకు క్రీడారత్న పురస్కారం

గుడివాడ, నవంబరు 24(ఆంధ్రజ్యోతి) : క్రీడారంగంలో విశిష్ట సేవలందిస్తున్న వ్యాయమ ఉపాధ్యాయులు, అంతర్జాతీయ ఖో-ఖో రిఫరీ మడకా ప్రసాద్‌కు కళా మిత్రమండలి, ఒంగోలు వారు క్రీడారత్న జాతీయ పురస్కారంతో సత్కరించారు. ఆదివారం ఒంగోలులో జరిగిన పురస్కార ప్రధాన కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, కళామిత్ర మండలి అధ్యక్షులు నూనె అంకమ్మరావు, ప్రముఖ సాహితీవేత్త శివారెడ్డి, రాష్ట్ర ఖో-ఖో అసోసియేషన్ కార్యదర్శి ఎం.సీతారాంరెడ్డి పాల్గొని పురస్కారాన్ని అందజేశారు. పురస్కార గ్రహీత మడకాను జిల్లా ఖో-ఖో అసోసియేషన్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అధ్యక్షులు ఎం.సత్యప్రసాద్, గుడివాడ డివిజన్ ఉపవిద్యాశాఖాధికారి ఐ.పద్మారాణి, జిల్లా డి.సి.బి కార్యదర్శి షేక్ జాన్‌సాహెబ్ అభినందించారు.



మడకాను సత్కరిస్తున్న కళా మిత్రమండలి సభ్యులు

అమ్మవారికి పొంగళ్లు

గుడ్లవల్లేరు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : వేమవరం కొండాలమ్మ అమ్మ వారి దేవస్థానంలో ఆదివారం 7000 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొ న్నారని ఆలయ ఏవో ఆకుల కొండలరావు తెలిపారు. భక్తులు అమ్మవారికి ఆలయ పొంగళ్ల పాకశాలలో పాలు పొంగించి , తమ మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొన్నారు.

పాపవినాశనేశ్వరస్వామి ఆలయంలో కోటి దీపారాధన

పమిడిముక్కల, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): కపిలేశ్వరపురం లంకతోట పరిధిలోని గంగా బాలా త్రిపుర సుందరీదేవి సమేత పాప వినాశనేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో కార్తీకమాసం పురస్కరించుకుని శనివారం రాత్రి శివలింగా కారంలో కోటి దీపారాధన చేశారు. ఆలయ అర్చకుడు గూడూరు శివరామప్రసాద్ పూజా కార్యక్రమాలు నిర్వహించగా కపిలేశ్వరపురం, హనుమంతపురం, గుర్రాలంక గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE

» బంగారము బ్యాంకులలో, ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్ సంప్ర : 88024 89999

AJB-194350

EDUCATION

» శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.Com, MBA, MCA, ✆ 99493 08940

AJB-225655

TO-LET COMMERCIAL

» గొల్లపూడి, ఆంధ్రహాస్పిటల్ ప్రక్కన, హైదరాబాద్ నేషనల్ హైవేకు దగ్గర, 380 చ.గలో నిర్మించిన గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్, పెంట్ హౌస్ గల 3300 చ.అ.ల బిల్డింగ్ ఆఫీస్, గోడౌన్, రెసిడెన్సీలకు ఫ్లోర్ వైజు అద్దెకు ఇవ్వబడును ✆ 92464 77569

AJB -194298

BUSINESS OFFER

» నిత్యం రద్దీగా ఉండే విజయవాడ, రాజీవ్ గాంధీ పార్క్‌లో ఫుడ్ స్టాల్స్ & షాప్స్ బిజినెస్ కొరకు సంప్రదించండి. 903 007 1111, 961 837 1111

AJB-194343

LAND FOR SALE

» NH 65, ఆనుకొని కొనతనపాడు గ్రామం, దావులూరు టోల్ గేట్ సమీపంలో ప్లాట్స్ & కమర్షియల్‌కి ఉపయోగించే 1.1 ఎకరం అమ్మకానికి కలదు. ✆ 90597 85978, 86393 51354

AJB - 194371

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం

GST 5%

REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT

బ్లాక్ & వైట్ 4 లైన్ల ప్రకటన రూ॥ 220/- ప్రతి అదనపు లైనుకు రూ॥ 45/- కలర్ 30% EXTRA

మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464 తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

పదవీ విరమణ శుభాకాంక్షలు

తెలియజేయాలనుకుంటున్నారా...?

మీ కుటుంబ సభ్యులలో

మీ బంధుమిత్రులలో

మీ సహోద్యోగులలో

ఎవరైనా పదవీ విరమణ చేస్తున్నారా?

అయితే వారికి తీపి గుర్తుగా

'ఆంధ్రజ్యోతి' ద్వారా అందించండి

ఆత్మీయ శుభాకాంక్షలు

GST 5% Extra

ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.

అందిస్తోంది

25% సిటీ / జిల్లా ప్రకటనలకు డిస్కౌంట్

15% జోన్ ప్రకటనలకు డిస్కౌంట్

మచిలీపట్నం, పెడన : 99854 11610, చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు

✆ 99854 09737, 99854 11610

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు

✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,

డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	110, 119, 130
చికెన్ విత్ స్కిన్	200
చికెన్ స్కిన్‌లెస్	210

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.595

విద్యుదాఘాతంతో రైతు మృతి



మోపిదేవి, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన ఘటన కోసూరువారిపాలెం వద్ద ఆదివారం జరిగింది. కోసూరు రమేష్ బాబు (56) రోజువారీ మాదిరిగా ఆదివారం ఉదయం పొలం వెళ్లారు. మధ్యాహ్నం 12 గంటలైనా ఇంటికి రాకపోవటంతో అల్లుడు పొలానికి వచ్చి చూడగా, విగతజీవిగా పడి ఉండటాన్ని గమనించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. పొలానికి నీరు పెట్టేందుకు మోటార్ స్విచ్ ఆన్ చేయడంతో విద్యుదాఘాతానికి గురై మరణించినట్లు గుర్తించారు. విద్యుత్, రెవెన్యూ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఎస్సై సత్యనారాయణ కేసు నమోదు చేసి మృతదేహాన్ని అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య సుజాత, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.



కొల్లు ఫౌండేషన్ క్రికెట్ టోర్నీలో బ్యాటింగ్ చేస్తున్న మంత్రి రవీంద్ర

బందరులో స్టేడియం నిర్మిస్తాం : కొల్లు

మచిలీపట్నం టౌన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : యువకుల్లో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు బందరులో బీసీసీఐ సహకారంతో 11 ఎకరాల్లో గో సంఘం వద్ద స్టేడియం నిర్మిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నోబుల్ కళాశాలలో కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీని ఆయన సందర్శించారు. ఉత్సాహంగా క్రికెట్ ఆడి మూడు ఫోర్లు, ఒక సిక్సర్ కొట్టారు. గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో 11 ఎకరాల స్థలంలో స్టేడియం నిర్మించేందుకు శంకుస్థాపన చేశామన్నారు. ఆ స్టేడియం నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. ఆరెకరాల్లో క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ స్టేడియం నిర్మిస్తామన్నారు. టీడీపీ క్రికెట్ జట్టు పక్షాన హసీంబేగ్, ఎంసీపీఎల్ జట్టు పక్షాన కృష్ణ ఆడారు.

ఆర్య వైశ్య సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారం



మంత్రి రవీంద్ర, బుల్లయ్యలను సన్మానిస్తున్న ఆర్యవైశ్యులు

మచిలీపట్నం టౌన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : ఆర్యవైశ్య సంఘాల ప్రమాణ స్వీకారోత్సవం గాంధీ విద్యాలయంలో ఆదివారం జరిగింది. మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా పద్మనాభుని నరసింహమూర్తి, ప్రధాన కార్యదర్శిగా నంబూరి చలపతి, కోశాధికారిగా మానేపల్లి వెంకటేశ్వరరావు, ప్రచార కార్యదర్శిగా మామిడిశెట్టి శివప్రసాద్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పులవర్తి నటరాజశేఖర్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్తీకసమారాధన నిర్వహించారు. మంత్రి కొల్లు రవీంద్ర, కొనకళ్ల బుల్లయ్య, గోకవరపు వెంకట యుగంధర్, సునిల్ కుమార్, సన్నిధి నాగసాయి శ్రీనివాస్, గున్నయ్యశెట్టి, వెంట్రప్రగడ వీరాంజనేయులు, మానేపల్లి రఘురాం, వేముల శ్రీనివాస్, వేముల కృష్ణ, యెండూరి సురేష్, చక్కా ఆంజనేయులు, రంగనాయకులు, తాడేపల్లి మెహర్ బాబా, ఉడత్తు కిషోర్, కార్పొరేటర్ అన్నం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు బహుమతులందజేస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

ఈశా ఫౌండేషన్ సేవలు అభినందనీయం

అవనిగడ్డ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : జగ్గీ వాసుదేవ్ సమాజానికి అద్వితీయ సేవలు అందిస్తున్నారని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 16వ ఈశా గ్రామోత్సవం, క్రీడా ఉత్సవం నిర్వహించారు. వాలీబాల్, త్రోబాల్ పోటీలు జరిగాయి. వాలీబాల్ విన్నర్ తాళ్లపాలెం, రన్నర్ మాట్లం, త్రోబాల్ విన్నర్ అశ్వారావుపాలెం బాబా, రన్నర్ భావదేవరపల్లి స్వయంశక్తి క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. మండలి వెంకట్రామ్, మత్తి శ్రీనివాసరావు, డీఎస్పీ మురళీధర్ పాల్గొన్నారు. ఈశా ఫౌండేషన్ ప్రతినిధులు భారత్ మోహన్, గన్నే లక్ష్మీ, కవిత, నితిన్, ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు పాల్గొన్నారు.



సుబ్రహ్మణ్యేశ్వరాలయంలో భక్తుల రద్దీ

మోపిదేవి, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులతో కిటకిటలాడింది. కార్తీక మాసం ఆదివారం కావటంతో భక్తులు స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు. నాగపుట్టలో పాలుపోసి స్వామివారిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. నాగవల్లి వృక్షం వద్ద ముడుపులు కట్టి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈవో దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో సహాయక ఉద్యోగులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు పర్యవేక్షించారు.



చల్లపల్లిలో కేక్ కట్ చేస్తున్న మండలి వెంకట్రామ్

మహాయుతి కూటమి విజయంపై జనసేన సంబరాలు

చల్లపల్లి, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి ఘన విజయం సాధించడంతో చల్లపల్లి జనసేన కార్యాలయంలో ఆదివారం సంబరాలు నిర్వహించారు. జనసేన పట్టణ అధ్యక్షుడు బొందలపాటి వీరబాబు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో యువనేత మండలి వెంకట్రామ్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్‌చేశారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులు మెజారిటీ విజయాలు సాధించారని వెంకట్రామ్ తెలిపారు. సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, పెద్దలు ఆకుల స్వభూప్రసాద్, వార్డుసభ్యుడు బళ్లా వాసు, జనసేన నేతలు తోట కనకదుర్గ, షేక్ నసీం ఫెూరి, అడపా రవి, పసుపులేటి రవికుమార్, గోళ్ల ప్రసాద్, టీడీపీ నేత రావి రాజేశ్వరరావు, రాయవరపు నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.



కాపు కుటుంబీకుల ఆత్మీయ కలయిక, వనసమారాధనలో మాట్లాడుతున్న మంత్రి రవీంద్ర, పక్కన వేదవ్యాస్, బండి రామకృష్ణ, కొట్టె వెంకట్రావు, గోపు సత్యనారాయణ



ఆనందసూర్య, సూర్యనారాయణ శర్మను సత్కరిస్తున్న బ్రాహ్మణ సంఘ నాయకులు

కాపు సామాజిక వర్గానికి ప్రాధాన్యం

• కూటమి ప్రభుత్వంలో వారి తోడ్పాటు మరువలేం • కాపు సంఘ భవనం పూర్తి చేస్తా • వనసమారాధనలో మంత్రి రవీంద్ర

మచిలీపట్నం టౌన్ , నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : కాపు సామాజిక వర్గీయులు ఇచ్చిన మద్దతు మరువలేమని, కూటమి ప్రభుత్వం సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా తగిన ప్రాధాన్యత కల్పిస్తోందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కాపు యువసేన ఆధ్వర్యంలో ఆదివారం కొండపల్లి సోమయ్య ఎస్టేట్స్‌లో ఆదివారం జరిగిన కాపు కుటుంబీకుల ఆత్మీయ కలయిక, వనసమారాధన మహోత్సవానికి మంత్రి రవీంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాష్ట్రంలోని కాపు సామాజిక వర్గ అవసరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారన్నారు. త్వరలో కాపు సంఘ భవనం నిర్మించి తీరుతామన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు తోట నరసయ్యనాయుడు విగ్రహాన్ని సొంత నిధులతో నిర్మిస్తామన్నారు. వంగవీటి మోహన రంగా అంటే తనకెంతో ఇష్టమన్నారు. ఆయన బాటలో కులాలకతీతంగా పలువురు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్ మాట్లాడుతూ, కాపు సామాజిక వర్గానికి రాజకీయపరంగా సరైన నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలన్నారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ మాట్లాడుతూ, కాపు సామాజిక వర్గ నాయకులకు పదవుల్లో సరైన ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. టీడీపీ బీసీ నాయకులు కొనకళ్ల బుల్లయ్య మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో పదవులు త్యాగం చేసిన కాపు సామాజిక వర్గీయులకు సముచిత స్థానం ఇవ్వాలన్నారు. మాజీ కౌన్సిలర్ కొట్టె వెంకట్రావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగురైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ, వాలిశెట్టి తిరుమలరావు, జనసేన నాయకుడు పినిశెట్టి వేణు, బూరగడ్డ కిషన్‌తేజ్, బీజేపీ నాయకుడు కూనప రెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఆటపాటలు అలరించాయి.

ఫొటోగ్రాఫర్లకు రుణ సౌకర్యం కల్పిస్తాం

మచిలీపట్నం టౌన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : ఫొటోగ్రాఫర్లు కెమెరాలు కొనుక్కునేందుకు, స్టూడియోలు ఏర్పాటు చేసుకునేందుకు కూటమి ప్రభుత్వం రుణ సౌకర్యం కల్పిస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. హౌసింగ్ బోర్డు పార్కులో ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్తీకవన సమారాధన మంత్రి కొల్లు రవీంద్ర, టీడీపీ నాయకుడు కొనకళ్ల బుల్లయ్య మాట్లాడారు. ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు చిలంకుర్తి శేషు, మాదాల రంగారావు మాట్లాడుతూ, ఫొటోగ్రాఫర్లకు ఇళ్లస్థలాలు మంజూరు చేయాలన్నారు.

కాపులకు చేయూతనివ్వాలి

నాగాయలంక, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : కాపుల ఎదుగుదలకు సంఘపరంగా తోడ్పాటు ఇవ్వాలని ఎమ్మెల్యే తనయుడు మండలి వెంకట్రామ్ అన్నారు. నాగాయలంకలో శ్రీకృష్ణదేవరాయ కాపు సంక్షేమ సాంఘిక సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన నిర్వహించారు. పేద విద్యార్థులకు, అత్యవసర చికిత్స కోసం ఆర్థిక సహాయం అందజేసే కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. పెద్ద సంఖ్యలో కాపు నాయకులు పాల్గొన్నారు.

తలశిల వంశీయుల వనసమారాధన

తలశిల వారి ఇలవేల్పు గంగానమ్మ ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు వైభవంగా నిర్వహించారు.

కార్తీక వనసమారాధన జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు, తలశిల వంశీయులు, గ్రామ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు. తలశిల శివరామకృష్ణ, శ్రీనివాస్, శివశంకర్ తదితరులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



దీపాలు వెలిగిస్తున్న ఎస్పీ గంగాధర్‌రావు దంపతులు



వనసమారాధనలో చైల్డ్‌హుడ్ సభ్యులు



కుంకుమపూజలు చేస్తున్న మహిళలు

నవహారతుల్లో ఎస్పీ దంపతులు

నాగాయలంక :శ్రీరామపాదక్షేత్రం రామలింగేశ్వరస్వామి ఆలయంలో నవ హారతుల కార్యక్రమంలో ఆదివారం రాత్రి జిల్లా ఎస్పీ గంగాధర్‌రావు దంపతులు పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అవనిగడ్డ సీఐ యువకుమార్, నాగాయలంక ఎస్సై కె.రాజేష్ ఆలయ కమిటీ చైర్మన్ ఆలూరి శ్రీనివాసరావు ఎస్పీ దంపతులకు స్వాగతం పలికారు.

ఆర్యవైశ్య సంఘాల వనసమారాధన

పెడన : ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో చిట్టూరి మాధవరావుతోటలో ఆదివారం కార్తీకవనసమారాధన జరిగింది. సామూహిక సత్యనారాయణ వ్రతాలు, అన్నసమారాధన నిర్వహించారు. వాసవీ మహిళా మండలి సభ్యులు లలిత పారాయణ చేశారు.

విజేతలకు బహుమతులు అందజేశారు. పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు డాక్టర్ కొల్లూరి చిన్నా, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

చైల్డ్‌హుడ్ ఫ్రెండ్స్ వనసమారాధన

అవనిగడ్డ : చైల్డ్‌హుడ్ ఫ్రెండ్స్ స్వచ్ఛంద సంస్థ కార్తీక వనసమారాధన ఎడ్లంక కనగాల సత్యం మామిడితోటలో అధ్యక్షులు మత్తి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. చైల్డ్ హుడ్ గ్రూపు సభ్యుడు, సికింద్రాబాద్ మహంకాళి టెంపుల్ అర్చకు జమ్మలమడక భాస్కర శర్మ ఆధ్వర్యంలో ఉసిరిచెట్టుకు పూజలు జరిపారు. చిన్నారి లోస్యశ్రీ, మహిళలు దీపాలంకరణ చేశారు. సెక్రటరీ దీవి లీలాకృష్ణ, ట్రెజరర్ కుందేటి రత్నాకర్, దాకరపు శ్రీనివాసరావు, సింహాద్రి రత్నారావు, రాజేష్, స్టార్ రావు, ఎన్.రామ్మోహన్, పసుపులేటి రామ్మోహన్, కమ్మిలి ప్రసాద్, శ్రీనివాసరావు, చైల్డ్ హుడ్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బ్రాహ్మణులు ఐక్యంగా ఉండాలి

మచిలీపట్నం టౌన్ : బ్రాహ్మణులు ఐక్యతతో హక్కులను సాధించుకోవాలని బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు ఆనందసూర్య అన్నారు. శంకరమఠంలో బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఘనాపాటి విష్ణుభొట్ల సూర్యనారాయణ శర్మ, టీడీపీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్, బ్రాహ్మణ సేవా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ ఏ.ఆర్.కె. మూర్తి, డాక్టర్ బి. ధన్వంతరీ ఆచార్య, ప్రధాన కార్యదర్శి శివరాం, కోశాధికారి మోపర్తి సుబ్రహ్మణ్యం, సంఘ నాయకులు వి.ఎస్.ఎస్. శర్మ, పి.వి. ఫణికుమార్, సేతురామయ్య, కందుకూరి సత్యనారాయణ శర్మ, బాలాజీ సువర్ణకుమార్ పాల్గొన్నారు. దివాకర్ కార్తీకమాస విశిష్టతపై మాట్లాడారు.

డాక్యుమెంట్లు పోయినవి

కృష్ణాజిల్లా, మచిలీపట్నం హౌసింగ్ బోర్డ్ కాలనీ, డోర్ నెం. 15-207, అంకెం రామాంజనేయులు తండ్రి:రామకృష్ణ గారికి చెందిన దస్తావేజులు యొక్క లింకు నెం. 4247/2008, ఒరిజినల్ దస్తావేజు నెం.8432/2011నకు చెందిన ఫోటోస్టాటు నిమిత్తం వెళుచున్నప్పుడు హెచ్.బి. కాలనీ నుండి లక్ష్మీ టాకీసు సెంటర్‌కు వెళ్ళు మార్గ మధ్యములో ఒరిజినల్ దస్తావేజులు బండి నుండి జారిపడిపోయినవి. కనుక ఎవరికైనా దొరికినవారు ఇవ్వవలసినదిగా కోరుచున్నాము.

సంప్ర: అంకెం రామాంజనేయులు, సెల్: 98493 60539

యుగ పురుషుడు ఎన్టీఆర్



అవనిగడ్డలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న నేతలు



ఘంటసాలలో మాట్లాడుతున్న రామకృష్ణ

ఘంటసాల, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): యుగ పురుషుడు నందమూరి తారక రామారావు అని జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ పేర్కొన్నారు. ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం సందర్భంగా ఘంటసాల కళాతోరణంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

రామకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఘంటసాల గ్రామానికి ఎన్టీఆర్‌కు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఎన్టీఆర్ నటించిన పల్లెటూరు చిత్రం 1952వ సంవత్సరంలోనే ఘంటసాలపాలెంలో చిత్రీకరణ జరిగిందన్నారు. రిటైర్డ్ వీఆర్వో నిడుమోలు భద్రిరాజు, వేమూరి గోపాలకృష్ణ, గుత్తికొండ వెంకటేశ్వరరావు, గుత్తికొండ చంటి, పంచల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవంలో వక్తల ఉద్ఘాటన

అవనిగడ్డలో ఎన్టీఆర్‌కు నివాళి

అవనిగడ్డ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు సినీ రంగ వజ్రోత్సవాన్ని అవనిగడ్డలో ఘనంగా నిర్వహించారు. వంతెన సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. రాష్ట్రంలో నేడు అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీఆర్ అయితే, ఆయన ఆశయాలను తు.చ తప్పకుండా ఆచరిస్తున్న వ్యక్తి సీఎం చంద్రబాబు నాయుడు అని వక్తలు పేర్కొన్నారు. మండలి వెంకట్రామ్, కొల్లూరి వెంకటేశ్వరరావు, యలవర్తి చిన్న, పులిగడ్డ నాంచారయ్య, కొల్లూరి వాసు, లుక్కా శ్రీను, తుంగల వెంకటగిరి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

మచిలీపట్నం టౌన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : జీతాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ 104 ఉద్యోగులు కొల్లు రవీంద్రకు ఆదివారం వినతిపత్రం అందజేశారు. సంఘ అధ్యక్షుడు ఏ. మురళీకృష్ణ, వినయ్, బత్తుల రవీంద్ర, గుంటూరు నాంచారయ్య, కె. రామ్మోహన్, యర్రా శివ, బత్తుల సతీష్ తదితరులు వినతిపత్రం సమర్పించారు.

చెల్లని చెక్కు కేసులో నిందితురాలికి నాన్‌బెయిలబుల్ వారెంట్

మచిలీపట్నం టౌన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : అప్పు తీసుకుని చెల్లని చెక్కులు ఇచ్చిన కేసులో నిందితురాలు సింగరాజు సుధా మైథిలీ జ్యోత్స్న ఆచూకీ తెలిస్తే తెలియచేయాలని చిలకలపూడి సీఐ నబీ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బైపాస్‌రోడ్డులోని శ్రీనివాసనగర్‌లో నివసిస్తున్న జ్యోత్స్న కోర్టు వాయిదాలకు హాజరుకాకపోవడంతో మచిలీపట్నం అడిషనల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆమెకు నాన్‌బెయిలబుల్ వారెంటు జారీ చేశారన్నారు. పోలీసులు ఆమె కోసం గాలించినా ఆచూకీ తెలియలేదన్నారు. ఆమె వివరాలు తెలిసిన వారు 8332983789కు ఫోన్ చేయవచ్చన్నారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

మోపిదేవి, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.11.25 లక్షలతో చేపట్టిన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ కొక్కిలిగడ్డ మాధవి ప్రారంభించారు. త్వరగా పూర్తి చేయాలని ఆమె తెలిపారు. ఎంపీటీసీ సభ్యుడు మత్తిలత, కో-ఆప్షన్ సభ్యుడుచందన రంగారావు, పీఆర్ ఏఈ బి.శ్రీనివాస్, గౌతమి తదితరులు ఉన్నారు.

ముఖమండపం ప్రారంభం

నాగాయలంక, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : టి.కొత్తపాలెం భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయంలో మెండు శివరామప్రసాద్ ఆర్థిక సాయంతో నిర్మించిన ముఖ మండపాన్ని వేదపండితులు గణపతి హోమం, అభిషేకాలు, యాగశాలలో పండితులు విశేష పూజలు చేశారు. అన్నదానం నిర్వహించారు.

టిఫిన్ సెంటర్ దగ్ధం

మచిలీపట్నం టౌన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : లక్ష్మీటాకీస్ సెంటర్‌లోని లక్ష్మీ టిఫిన్ సెంటర్ ఆదివారం రాత్రి అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. హోటల్‌లోని వంట నూనె లీకై ప్రమాదవశాత్తు అంటుకుంది. అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. రూ.20వేల మేర నష్టం జరిగినట్లు అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

అయ్యప్ప పడిపూజ

చల్లపల్లి, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : మేకావారి పాలెంలో మేకా దశరథరామయ్య ఆధ్వర్యంలో పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మండలి వెంకట్రామ్, యార్లగడ్డ శ్రీనివాసరావు, గుత్తికొండ వంశీకృష్ణ పాల్గొన్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది.

ఉచిత వైద్యశిబిరం

చల్లపల్లి, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : కీర్తి హాస్పటల్ అధినేత డాక్టర్ నబ్బినేని భవానీప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 150 మంది ని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

కోటమ్మకు నివాళి

కోడూరు : కృష్ణాపురం జనసేన నేత, కేడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ముద్దినేని చంద్రరావు మాతృమూర్తి కోటమ్మ (92) శనివారం మృతి చెందారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, వెంకట్రామ్ ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE

» బంగారము బ్యాంకులలో, ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్ సంప్ర : 88024 89999
AJB-194350

TO-LET COMMERCIAL

» గొల్లపూడి, ఆంధ్రహాస్పిటల్ ప్రక్కన, హైదరాబాద్ నేషనల్ హైవేకు దగ్గర, 380 చ.గ.లో నిర్మించిన గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్, పెంట్ హౌస్ గల 3300 చ.అ.ల బిల్డింగ్ ఆఫీస్, గోడౌన్, రెసిడెన్సీలకు ఫ్లోర్ వైజు అద్దెకు ఇవ్వబడును ✆ 92464 77569
AJB -194298

BUSINESS OFFER

» నిత్యం రద్దీగా ఉండే విజయవాడ, రాజీవ్ గాంధీ పార్క్‌లో ఫుడ్ స్టాల్స్ & షాప్స్ బిజినెస్ కొరకు సంప్రదించండి. 903 007 1111, 961 837 1111
AJB-194343

LAND FOR SALE

» NH 65, ఆనుకొని కొనతనపాడు గ్రామం, దావులూరు టోల్ గేట్ సమీపంలో ప్లాట్స్ & కమర్షియల్‌కి ఉపయోగించే 1.1 ఎకరం అమ్మకానికి కలదు. ✆ 90597 85978, 86393 51354
AJB - 194371

EDUCATION

» శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.Com, MBA, MCA, ✆ 99493 08940
AJB-225655

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
GST 5% Extra
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ. 220/-
కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464, తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా...?

మీ కుటుంబ సభ్యులలో
మీ బంధుమిత్రులలో
మీ సహోద్యోగులలో
ఎవరైనా పదవీ విరమణ చేస్తున్నారా?
అయితే వారికి తీపి గుర్తుగా
'ఆంధ్రజ్యోతి' ద్వారా అందించండి
ఆత్మీయ శుభాకాంక్షలు

GST 5% Extra

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.

అందిస్తోంది

25% సిటీ / జిల్లా ప్రకటనలకు డిస్కౌంట్
15% జోన్ ప్రకటనలకు డిస్కౌంట్

మచిలీపట్నం, పెడన : 99854 11610,
చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737,
ఉయ్యూరు, పామర్రు : 99854 09737

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 11610, 99854 11331

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234